అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 15 ఫిబ్రవరి 2023

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 189వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సీపీఐ జిల్లానాయకులు కొల్లూరిరాజయ్య ,కటకంపెద్దవెంకటేశం , చల్లూరిచిన్నపోచయ్య, కలకుట్లకొమురయ్య ,రాజు ,కటకంనగేష్, మరమైనసోమయ్య, లెల్లపాటినర్సిరెడ్డి, ఎలగందులశ్రీనివాస్, బీర్రువెంకటేశం, చిట్టిమిల్ల శ్రీనివాస్ ,కుందనపల్లిరాజు ,బల్లవేంకటేశ్‌ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ బుడియే రేణుక పెంటయ్య గౌడ్ ,ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్ ,సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు .

17న మహిళలకు చెస్ క్రీడా పోటీలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినం సందర్భంగా ఈ నెల 16 న జిల్లా స్థాయి మహిళల చెస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎండి.మక్బూల్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17న హైదరాబాద్‌లో స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యం లో జరుగనున్న రాష్ట్ర స్థాయి మహిళల చెస్ క్రీడా పోటీలలో పాల్గొనుటకు, జిల్లా స్థాయి మహిళల చేస్ క్రీడా పోటీలు పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళా చెస్ క్రీడా కారులు పైన సూచించిన తేదీన ఉదయం 10 గంటలకు ఎన్జీటి మార్కెట్ దగ్గర ఉన్న ఇండోర్ స్టేడియంలో హాజరు కావాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9866317321 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.



ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ- చిట్యాల

మండల పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షణకు తగు రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులును ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటికి ఫెన్సింగ్ వేయాలని ఆదేశించారు. కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ధరణి పెండింగ్ కేసులను వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించి రికార్డుల భద్రత కోసం ప్రత్యేక రాక్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వట్టిమర్తి పాఠశాలను సందర్శించిన కలెక్టర్

మండలంలోని వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. మన ఊరు -మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, హెచ్‌ఎం జానకి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, సభ్యులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలకు వేళాయె..

- నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు
- జిల్లాలో 128 కళాశాలలు..106 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 22,405 మంది విద్యార్థులు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు వేళయ్యింది. నేటి నుండి మార్చి 2వ తేదీ వరకు జరగనున్న ప్రయోగ పరీక్షలకు అధికారులు సర్వసిద్ధం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించి కళాశాల వారీగా సమాధాన పత్రాల పంపిణీ ప్రక్రియను ఇంటర్ బోర్డు అధికారులు మొదలుపెట్టారు.

జిల్లాలో కళాశాలలు

నల్లగొండ జిల్లాలో మొత్తం 128 ఇంటర్ కళాశాలలో ఉన్నాయి. అందులో ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా కళాశాలలు 76 ఉండగా ప్రయివేటు కళాశాలలో 52 ఉన్నాయి. ఒక స్పెల్ (ఐదు రోజులు) చొప్పున 3 స్పెల్‌లుగా ఆదివారం కూడా వరుసగా 15 రోజులపాటు విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ఉంటారు. సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌లనే



సూపరింటెండెంట్‌గా నియమించారు. ఫ్లయింగ్ స్కార్డులను కూడా ఏర్పాటు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా కావలసిన అన్ని వసతులు బల్లాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నారు.

జిల్లాలో పరీక్షా కేంద్రాలు, విద్యార్థులు..

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు జిల్లాలో 106 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 77 పరీక్షా కేంద్రాలు జనరల్ విద్యార్థులకు, 29 ఒకేషనల్ విద్యార్థులకు కేటాయించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్, జనరల్ విద్యార్థులు మొత్తం 22,405 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 7601 మంది విద్యార్థులు ఒకేషనల్ విద్యార్థులు కాగా 14804 మంది జనరల్ విద్యార్థులు ఉన్నారు.

ప్రతిరోజు రెండు విడతల్లో పరీక్షలు

ప్రతిరోజు ప్రాక్టికల్ పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి.

ప్రిన్సిపాల్ లు హాల్ టికెట్లను సకాలంలో అందజేయాలి...

జిల్లా ఇంటర్ విద్యాధికారి దస్రు నాయక్



విద్యార్థులు కళాశాలల లాగిన్ నుండే హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాల్సి ఉంది. ప్రిన్సిపాల్ లు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసి విద్యార్థులకు సకాలంలో అందజేయాలి. విద్యార్థులు స్పెల్ ను చూసుకొని పరీక్షకు హాజరు కావాలి.

నేటి నుంచి ప్రారంభం కానున్న దేహదారుఢ్య పరీక్షలు

- మేకల అభినవ్ స్టేడియం లో అభ్యర్థులకు ట్రయల్ రన్ నిర్వహించిన
- ఎస్పీ అపూర్వ రావు



నవతెలంగాణ - నల్లగొండ

రేపటి నుండి ప్రారంభం కానున్న దేహదారుఢ్య పరీక్షలకు మంగళవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం నందు అభ్యర్థులకు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు హల్ టికెట్ లో వున్న సూచనలు తప్పక పాటించాలన్నారు. బుధవారం ఉదయం మొదటగా వచ్చిన వారికి సీరియల్ గా టోకెన్లు జారీ చేసి మెయిన్ గేట్ నుండి లోపలికి పంపించడం జరుగుతుందన్నారు. మెయిన్ గేట్ వద్ద ఉన్న పోలీస్ అధికారులకు అడ్మిట్ కార్డు, ఇంటిమేషన్ లెటర్ చూపించాలన్నారు. తదుపరి అభ్యర్థులకు వెరిఫికేషన్ చేసి బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్, తరువాత రిస్ట్ బ్రాండ్ వేసిన తరువాత, హెూల్డింగ్ ఏరియాకు పంపించడం జరుగుతుందన్నారు. అక్కడనుండి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత నెంబర్ ఉన్న జాకెట్ అందజేస్తామని తెలిపారు. తరువాత మహిళా అభ్యర్థులకు 800 మీటర్స్ పురుష అభ్యర్థులకి 1600 పూర్తయిన తర్వాత క్వాలిఫై అయిన అభ్యర్థులను ఎత్తు, హై జంప్, మరియు షార్ట్ పుట్, పూర్తయిన అభ్యర్థులను ఫైనల్ రిజల్ట్ ఏరియాకు తీసుకొని వెళ్లి ఫైనల్ రిజల్ట్ షీట్ అందజేయనున్నట్టు తెలిపారు. అభ్యర్థులు ఒక్క సారి లోపలికి వచ్చిన తరువాత మొత్తం ఈవెంట్స్ అయిపోయిన తరువాత మాత్రమే బయటకు అనుమతి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద రావు, డీఎస్పీలు నరసింహ రెడ్డి, రమేష్, వెంకట గిరి, సురేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, డీపీఓ సిబ్బంది పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు టెక్నికల్ టీమ్ మెంబరు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి

- జీపీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

గ్రామపంచాయతీ సిబ్బందికి 3 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరుతూ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు కోరారు. మంగళవారం భువనగిరి మండలంలోని వీరవెల్లి, బండ సోమవారం, చందుపట్ల, ముస్త్యాల పెల్లి, చీమల కొండూర్, కేసారం , పెంచికలపాడు, రామచంద్రపురం, కునూర్ ఇతర గ్రామాలు తిరిగి పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించి , వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుతో అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని చెబుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కి రెగ్యులర్ గా వేతనాలు చెల్లించక పోవడమూ సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బకాయిగా ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని, రెగ్యులరేషన్ చేయాలని స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. జిపి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12 నుంచి 28వరకు జరుగుతున్న పాదయాత్ర యాదాద్రి భువనగిరి జిల్లాకు 15వ తేదీన ఆలేరు పట్టణానికి చేరుకుంటుందని పాదయాత్రను కార్మికులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది శంకర్, లతీఫ్, రేణుక, చంద్రయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌ॥ ప్రధాన జిల్లా జడ్జి గారి సమక్షము:
O.S 17/2016
Between:
సీతా శ్రీనివాసు (మరణించినందున) వారి వారసులు ..... ప్లెంటీఫ్ (వాదులు)
మరియు
సీతా హరిప్రసాదు మరియు ఇతరులు ..... ప్రతివాదులు
నోటీస్
1. వనం శ్రీశైలం S/o సత్తయ్య Age 40 years ని॥ S.లింగోటం గ్రా॥ చౌటుప్పల్ మండలం యాదాద్రి-భువనగిరి జిల్లా D-5
2. దేవరకొండ గుట్టాచారి S/o ముత్యాలు, వ॥ 42 సం॥లు వృత్తి. వ్యవసాయం ని॥ 17-1-391/G/J/15 S.R Colony, సైదాబాద్, హైద్రాబాదు D-14
3. ఏపూరి భాగ్యమ్మ W/o సత్యనారాయణ Age. 46 సం॥లు వృ॥ గృహిణి H.No. 21-107/8A శారదా నగర్, P&T కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాదు-D-15
4. శ్రీ మామిడి రామణారెడ్డి S/o చంద్రారెడ్డి వ॥ 34 సం॥లు R/o పెద్దగూడెం గ్రా॥ నివాసం జూలూరు గ్రా॥ పోచంపల్లి మం॥ యాదాద్రి-భువనగిరి జిల్లా. ...D-16
5. శ్రీ వేముల పరమేశ్ S/o అంజయ్య Age. 50 సం॥ R/o ఘణపురం గ్రా॥ ఘట్‌కేసర్ మం॥ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. D-17
6. లొండె వడభూషణం S/o కాళిదాసు వ॥ 56 సం॥ R/o Plot No: 202, మణికంఠ రెసిడెన్సీ, అల్కాపురి, Road No-2, Hyd. D-18
7. బొడ్డు ప్రసన్న అన్నపూర్ణ W/o B.P విక్రమ్, Age, 32 సం॥లు అలకాపురి విలేజీ, చౌటుప్పల్, యాదాద్రి -భువనగిరి జిల్లా. D-21
8. శ్రీమతి కొలిపాక లక్ష్మి W/o బాలరాజు వ॥ 41 సం॥ R/o గాంధీనగర్, భువనగిరి, యాదాద్రి-భువనగిరి జిల్లా. D-23
9. సీత సబిత W/o భాస్కర్, D/o సీత పాండు Age, 42 years, R/o హనుమాన్ నగర్, చౌటుప్పల్ (Vill & Mandal), యాదాద్రి-భువనగిరి జిల్లా. D-24
10. మంచాల పాండు, S/o స్వామి Age, 34 years, R/o రఘునాథ్‌పల్లి Village, యాదగిరిగుట్ట మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా. D-29
పైన పేర్కొన్న ప్రతివాదులు ది. 15-2-2023 నాడు ఉదయం 10-30 ని॥ మీరు కాని, మీ న్యాయవాది ద్వారా కాని పై సదరు కోర్టుకు హాజరు కాగలరు. లేనిచో కేసు ఏకపక్షం చేయబడును
(కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
నాయకం రమేష్ కుమార్
గంధం నాగరాజు
కూరపాటి రామక్రిష్ణ
న్యాయవాదులు
భువనగిరి

రాత్రికి రాత్రి వెలిసిన గోడ

- బంద్ అయిన రోడ్డు
- నిలిచిపోయిన రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్నా కాలనీ వాసులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

దిన దిన అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో ఖాళీ స్థలాలే కాదు... రోడ్లను కూడా ఆక్రమించుకుంటున్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లపై గోడలు నిర్మించి రాకపోకలను బంద్ చేస్తున్నారు. పట్టణంలోని కృష్ణ కాలనీ, కృష్ణ మానస కాలనీకి మధ్య 33 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేశారు. రెండు కాలనీలకు వచ్చి వెళ్లేందుకు ఈ రోడ్డు సౌకర్యంగా ఉండేది. అంతేకాకుండా ఈ రోడ్డుపై నుంచి నార్కెట్పల్లి అద్దంకి ప్రధాన రహదారి కూడా వెళ్ళిందుకు అవకాశం ఉంది. ఇలాంటి ప్రధాన రోడ్డును బంద్ చేసి రాత్రికి రాత్రే రోడ్డుపై గోడ నిర్మించారు. ఇటీవల కాలంలో ఈ రెండు కాలనీలలో దొంగతనాలు విపరీతంగా జరుగుతూ ఉండడంతో ఈ రోడ్డు ఉండడం వల్లనే దొంగతనాలు జరుగుతున్నాయని భావనలతో కృష్ణమానస కాలనీ చెందిన కొందరు కృష్ణకాలనికి వెళ్లే రోడ్డును బ్లాక్ చేసి రోడ్డు ను నిర్మించారు. తెల్లవారుజామున చూసేసరికి గోడ నిర్మించి ఉండడంతో కాలనీ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగపడి ఈ రోడ్డు బంద్ చేయడం సరైనది కాదని కాలనీ ప్రజలు వాపోతున్నారు. 33 ఫీట్లు కల రోడ్డుపై మున్సిపల్ మీద నుండి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ కూడా ప్రభుత్వ నిధులతో చేపట్టారు. రోడ్డు వెంబడి వీధి దీపాలు కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసిన రోడ్డును ఒక కాలనీ ప్రజల స్వార్థం కోసం రోడ్డును బ్లాక్ చేయడం సరైనది కాదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్ కు వివరణ కోరగా అక్రమ కూడా నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పానని, తాను అందుబాటులో లేనని మున్సిపల్ చైర్మన్ కూడా చెప్పాలని సూచించారు.

ఆర్టీసీ బస్సు బుక్ చేసుకోండి 10 శాతం రాయితీ పొందండి

- డిపో మేనేజర్ వెంకటమ్మ

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో పరిసర గ్రామ ప్రజలు పెళ్లిళ్లకు, శుభకార్యాలకు, కార్తీకమాస వనభోజనాలకు, యాత్రలకు వెళ్లాలంటే ముందస్తుగా ఆర్టీసీ బస్సులను జూన్ 30 వ తేదీలోగా బుక్ చేసుకుంటే బస్సు చార్జీలపై 10 శాతం రాయితీ పొందే అవకాశం ఆర్టీసీ సంస్థ కల్పించిందని నార్కట్ పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ తెలిపారు మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. కార్తీక మాస, శైవ క్షేత్రాలు, అయ్యప్ప భక్తుల శబరిమల దర్శనం కొరకు ఆర్టీసీ బస్సులపై గతంలో 10% తగ్గింపు ఇచ్చేవారని గత డిసెంబర్ 31 తో గడువు ముగిసిందని తెలిపారు. ఆర్టీసీ సంస్థ మరోసారి ఈనెల 8వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు అన్ని రకాల బస్సుల పై వారు తీసుకునే ప్రత్యేక బస్సులపై 10 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. శుభకార్యాలకైనా నార్కట్ పల్లి డిపో లో స్పెషల్ ట్రిప్ బస్సు కావాలని వచ్చేవారికి, ప్రైవేటు బస్సుల కన్నా తక్కువ ఛార్జ్ తో పాటు 10 శాతం చార్జీలు తగ్గించి (రాయితీ) ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 10 శాతం రాయితీ జూన్ 30 తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ కొందరికి ఆగస్టు నెల 28వ తేదీలోగా శుభకార్యాలు ఉన్నవారు సైతం జూన్ 30 తేదీలోగా ముందస్తుగా బస్సులను బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు .ఆర్టీసీ కల్పిస్తున్న 10 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.కోరారు.

టీసీ పోయినది

కండే తేజ ,తండ్రి యాదగిరి, గ్రామం. పస్తాల, మండలం: నాగారాం. పస్తాల గ్రామం నుండి తిరుమలగిరికి బస్సులో వెళ్తుండగా మార్గ మధ్యలో డిగ్రీ టీసీ పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించగలరు.

ఫోన్ నెంబర్ : 9390780161



సర్పంచ్ లేడు... గ్రామ కార్యదర్శి రాడు

- పంచాయతీ కార్యదర్శి పై ఎంపీపీకి ప్రజల ఫిర్యాదు

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని నెల్లిబండ గ్రామ సర్పంచ్ స్థానం గత రెండేళ్లుగా ఖాళీగా ఉండటంతో గ్రామ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావుకు ఫిర్యాదు చేశారు. మంగళవారం మండలంలోని నెల్లిబండ గ్రామాన్ని ఎంపీపీ పర్యటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు కలుషితం కావడంతో రోగాల బారిన పడుతున్నామని, గ్రామసభ నిర్వహణకు టామ్ టామ్ ద్వారా కనీస సమాచారం ఇవ్వడం లేదని, పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రాకుండా తన విధులను సిబ్బందితో చేయిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చే దారిలో కంపచెట్లు పెరిగి ఇబ్బందిగా తయారైందని, వీధి దీపాలు వెలగవని, వెలిగిన వీధి దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్ లు లేవని ఫిర్యాదు చేశారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడగా ఉపాధి కూలీ రావడంలేదని చెప్పడంతో సంబంధిత అధికారితో ఫోన్ లో మాట్లాడి సమస్యను త్వరితగతిన తీర్చాలని ఆదేశించారు. అనంతరం అంగన్ వాడి, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఆమె వెంట స్థానికులు ఉన్నారు

బ్రహ్మోత్సవాల ఆహ్వానం పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని నిదానపల్లి గ్రామంలో ఈనెల 18 నుంచి 20 వరకు మల్లన్న గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ కొండ మల్లయ్య, ఉప సర్పంచ్ నారపాక లక్ష్మణ్, నాయకులు మందడి ఉదయ్ రెడ్డి, వర్కాల మొగులయ్య, వార్డు సభ్యులు కడారి మల్లేశం, తోటకూరి ఐలయ్య, వర్కాల శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు కడారి నరసింహ, కడారి బిక్షమయ్య, వలమల మల్లేశం, నారపాక రాజు, వర్కాల శ్రీను, నారపాక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని గోకారం, జాలు కాలువ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు దివిస్ లేబరోటరీస్ వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ డాక్టర్ శశిధర్ గారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మద్దెల సందీప్ ప్రారంభించి విద్యార్థులకు ఉచిత మందులను అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ దివిస్ వారు సుమారు కోటి రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారని అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ అందజేసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సోమిరెడ్డి, నరేంద్ర, దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నింగినంటిన రాంబాబు గౌడ్ జన్మదిన సంబురాలు

నవతెలంగాణ -సూర్యాపేట

బీఆర్ఎస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబుగౌడ్ పెద్దఎత్తున నిర్వహించిన జన్మదిన శుభాకాంక్షలు నింగినంటాయి.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకలో రాంబాబుగౌడ్ మంత్రి జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు.అంతకుముందు ఎస్వీ కళాశాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన యువకులు వందలాది ద్విచక్ర వాహనాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా భారీఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఓపెన్ టాప్ వాహనంలో రాంబాబు గౌడ్ ఊరేగింపుగా అభిమానులు, యువకులతో కలసి పట్టణంలోని ప్రధానవీధుల గుండా భారీ ర్యాలీగా ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద కు చేరుకొని ఆయన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అంబేద్కర్ విగ్రహం వద్ద స్నేహితుడు సాజిద్‌ఖాన్ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హాజరై రాంబాబుతో భారీ కేక్ కట్ చేయించి అన్నదానం ప్రారంభించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాంబాబు అభిమానులు, యువకులు ,స్నేహితులు భారీ గజమాలతో సన్మానించారు.శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబుగౌడ్ మాట్లా డుతూ తన పుట్టినరోజు కార్యక్రమానికి పెద్దఎత్తున యువకులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమన్నారు.తనను అభిమానించే ప్రతి ఒక్కరికి ఎలాంటి సమస్యలు వచ్చిన అండగా తానుంటానని పేర్కొన్నారు.తనకు ఆశీస్సులు అందజేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, నాయకులు గండూరి ప్రకాష్,డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఆకుల లవకుశ, సాజిద్‌ఖాన్, మద్ది శ్రీనివాస్ యాదవ్, కల్యాణ్, చోట్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE MVACT CUM X ADDL CHIEF JUDGE
CITY CIVIL COURT: AT HYDERABAD
O.P. No.: 1792 of 2022
Between:
Vaijant Raju Singh Patil ... Petitioners
AND
K.Janardhan and others ... Respondents
To,
1. A.Venkat Ram Reddy s/o. Narayana Reddy,R/o.5-11-40, Shanthi nagar, Nalgonda, Nalgonda district.
Please take notice that the above petitioners has filed the case for grant of compensation for the injuries sustained by him, in a motor vehicle accident with vehicle lorry bearing No. TS-08-UA-8429,, which occurred on 26-06-2022, under the limits of P.S. Hayath nagar.
The above case is posted to 10-03-2023, at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)
K.ANAND REDDY
D. VENKAT RAMANA
Counsels for the Petitioner
F.NO.212, Jamuna Towers,
Malakpet, Hyderabad-500036



కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రజాప్రతినిధులు సస్పెన్షన్

• డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఇద్దరు ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ తెలిపారు. ఇటీవల మిర్యాలగూడలోని రాజీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణకు కారణమైన కౌన్సిల్ దేశిడి శేఖర్‌రెడ్డి, దామరచర్ల మండలానికి చెందిన ఎంపీటీసీ బెజ్జం సాయిలును క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు.వీరికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.పార్టీ కోసం కార్యకర్తలు పని చేయాలని, వ్యక్తి కోసం పనిచేయకూడదని చెప్పారు.పార్టీ బలోపేతానికి పాటుపడాలని కోరారు.రానున్నఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

చెర్వుగట్టు హుండీ ఆదాయం రూ.24,56,100

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని చెరువుగట్టులో గల పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు భక్తులు సమర్పించిన కానుకల హుండీలను . , మంగళవారం గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీలు , గట్టుపైన శ్రీ స్వామివారిఆలయ హుండీలను లెక్కించారు. 21రోజులకు గాను రూ.24,56,100 వచ్చినట్టు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ పేర్కొన్నారు . . గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.4,64,540, గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 19,91,560 వచ్చినట్టు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, దేవస్థాన పర్యవేక్షకులు జి. తిరుపతిరెడ్డి, దేవస్థాన ప్రధానార్చకులు పి. రామలింగేశ్వర శర్మ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నందిగామ, బ్యాంకు ఆఫ్ బరోడా, నార్కట్ పల్లి బ్రాంచి సిబ్బంది దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

100శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలి

• అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లాలోని గ్రామ పంచాయతీ లలో ఆస్తి పన్ను నూరు శాతం వసూలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పంచాయతీ రాజ్ ఈ ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీవోల తో సమావేశం నిర్వహించి వివిధ అభివృద్ధి పనుల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూలు,తెలంగాణ క్రీడా ప్రాం గణాలు ఏర్పాటు,సి.సి.రోడ్లు,జి.పి.భవనాల నిర్మాణం,నర్సరీలు ,పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు,ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించుట తదితర అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్ను వసూలు చేసి అందులో 8 శాతం లైబ్రరీ సెస్ కింద చెల్లించాలని అన్నారు.తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లో వారం వారం ప్రగతి కనిపించాలని,ప్రతి గ్రామంలో,ఆవాసం లో ఏర్పాటుకు స్థలం గుర్తించిన చోట పనులు మొదలు పెట్టాలని,స్థలం గుర్తించని చోట తహశీల్దార్ లతో ఎంపీడీవోలు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

సమన్వయం చేసుకుని స్థలం గుర్తింపు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ల భవనాలు నిర్మాణం సమీక్షించారు.జిల్లాలో నల్గొండ,మిర్యాలగూడ పంచాయతీ రాజ్ డివిజన్ లలో మొత్తం 218 భవనాలు 43 కోట్లు 60 లక్షల రూ.ల అంచనాతో మంజూరు చేయగా 17 భవనాలు నిర్మాణ పనులు పురోగతి లో ఉన్నాయని,నల్గొండ డివిజన్ లో 11 కోట్లు 20 లక్షల వ్యయం తో 56 భవనాలు మంజూరు చేయగా 14 భవనాల పనులు గ్రౌండింగ్ చేయగా, మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 32 కోట్లు40 లక్షల వ్యయం తో 162 భవనాలు మంజూరు చేయగా మూడు గ్రౌండింగ్ చేసినట్లు అధికారులు వివరించగా పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సీసీ రోడ్లు జిల్లాలో 123 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో 731 జీపీలలో 1198 పనులు మంజూరు చేయగా 293 గ్రౌండింగ్ చేసి 48 పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి రోజు 50 మంది కూలీలకు పనులు కల్పించాలని,ఆర్థిక సంవత్సరం ముగింపు రెండు నెలల్లో ఉన్నందున లక్ష్యం పూర్తి చేయాలని ఆమె సూచించారు. మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను కూడా ఎంఈఓ లు, వివిధ శాఖల ఏఈ.లతో సమీక్షించారు. ఈ సమావేశం లో జిల్లా విద్యా శాఖ అధికారి బిక్ష పతి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణు వర్ధన్, డీఆర్‌డీఓ కాళింది ని తదితరులు పాల్గొన్నారు.



మాల్-మర్రిగూడ రోడ్డు నిర్మాణం కోసం ధర్నా

నవతెలంగాణ-మర్రిగూడ

అస్తవ్యస్తంగా ఉన్న మాల్-మర్రిగూడ రోడ్డు నిర్మాణపనులు తక్షణమే పూర్తి చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటో యూనియన్, మాల్ మర్రిగూడ పరిసర ప్రాంత ప్రజలతో మంగళవారం మర్రిగూడ నుండి మాల్‌కు వెళ్లేదారిలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు మాట్లాడారు.మాల్-మర్రిగూడ రోడ్డు పనులు మొదలుపెట్టి ఏడాదవుతున్నా పాలకులకు, ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు.నిత్యం ప్రయాణించే ప్రయాణికులతో పాటు స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు దుమ్ము దూళికి 24 గంటలు తలుపులు మూసివేసి ఇంటి లోపల ఉండాల్సిన పరిస్థితి ఏర్పడదన్నారు.దుమ్ము ధూళి కారణంగా పిల్లలు, వృద్దులు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రి పాలవుతున్నారన్నారు.కాంట్రాక్టర్ రోడ్డు పనుల విషయంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా ధర్నాలు చేసినప్పుడు ఒకటి రెండు రోజులు రోడ్డు పనులు చేసి మమా అనిపించుకొని కనిపించకుండా పోతున్నాడని విమర్శించారు.మాల్ పరిసర ప్రాంతాలకు సంబంధించి ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండి కూడా ప్రజల సమస్యల పైన స్పందించకపోవడం బాధాకరమన్నారు.రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయని లేని పక్షంలో ప్రజల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ బెల్లి జంగయ్య, గాలయ్య, జమ్ముల వెంకటయ్య, ఆటో యూనియన్ నాయకులు వనం పున్నమయ్య, నాగరాజు, నవీన్, గొల్లపల్లి వెంకటయ్య, రామ లక్ష్మయ్య, జహంగీర్, అనిల్, పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓగోడు పిహెచ్‌ఎస్సి వైద్యాధికారులు, సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం తో సహా గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు గర్భవతులకు బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలని కోరారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు ఈ సమావేశంలో వైద్యాధికారి యోగస్వి, హెచ్‌ఈవోలు రాపోలు రవి, నర్సింహా చారి, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

• ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఎంజీ యూనివర్సిటీ.ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. పేర్కొన్నారు. మంగళవారం .మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాదు వారి సహకారంతో తలపెట్టిన మెగా హెల్త్ క్యాంపును ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, నియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడం సాధ్యమవుతుందని అన్నారు. ఖరీదైన ఈ సి జి, 2డి ఎక్ మో వంటి పరీక్షలు సైతం ఉచితంగా అందించినటువంటి యశోద హాస్పిటల్స్ వారిని అభినందించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి బిపి, షుగర్ , ఈ సి జి, 2 డి ఎక్ మో పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా 200 మంది విద్యార్థులు సిబ్బందికి పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆచార్య అల్వాల రవి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రేమ్ సాగర్, సుధాకర్, డాక్టర్ జి మశ్చీందర్, మారేష్, నాగరాజు, రామచంద్రుడు, శేఖర్, స్వప్న హరి, యశోద హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ లికిషా, డాక్టర్ ఆన్సోలెమో, డాక్టర్ మోహన్ రెడ్డి డాక్టర్ సాయి తేజ, ఉమాదేవి, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.



రైతు సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతు సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మహాధర్నా నిర్వహించారు.అంతకుముందు రాజీవ్ భవన్ నుండి ఆధ్వర్యంలోలి రైతులు ర్యాలీగా బయల్దేరి స్థానిక బస్టాండ్ దగ్గరలోని ఎలక్ట్రికల్ డీఈ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలన్నారు.రాత్రిపూట కాకుండా ఉదయం నిరంతరాయంగా విద్యుత్‌సరఫరా చేయాలని కోరారు.రైతుల పొలాలు పొట్ట దశకు వచ్చి ఉండడం వలన సరైన టైమ్‌కు కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని వాపోయారు. ఆయా ఏరియాలలో ఉన్న సబ్‌స్టేషన్‌లో పై అధికారులు ఎప్పుడు మెసేజ్ పెడితే అప్పుడు త్రీఫేస్ కరెంటు బందు చేస్తున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో కొంతమంది రైతులు ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియక రాత్రిపూట చలికి పొలాల వద్దనే పడుకొని కరెంటు వచ్చిన తర్వాత పొలాలకు నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కట్టంగూర్ ఉపసర్పంచ్ తొలగింపు

• నెగ్గిన అవిశ్వాసం.. ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-కట్టంగూర్

ఫిబ్రవరి 14 బీ కట్టంగూరు ఉపసర్పంచ్‌గా అంతటి శ్రీను ను తొలగిస్తూ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత సంవత్సరం ఆగస్టు 6న ఉపసర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం సమావేశం జరిగింది.కాగ ఫలితాన్ని వెల్లడించలేదు. కోర్టు మధ్యంతర ఉత్తర్వుల కారణంగా ఫలితాన్ని రిజర్వ్ లో ఉంచారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఫలితాన్ని వెల్లడించాలని ఆదేశించగా ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఉప సర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు కలెక్టర్ కు నివేదిక అందించగా కలెక్టర్ ఉప సర్పంచ్ అంతటి శ్రీను ను తొలగిస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.

మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి వినయ్ క్రిష్ణా రెడ్డి ఆదేశించారు.మంగళ వారం కలెక్టర్ చిట్యాల మున్సిపల్ కార్యాలయం లో మున్సిపాలిటీ లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి తో సమీక్షించారు. మున్సిపాలిటీ లో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. మూడు వైకుంఠ ధామం ల నిర్మాణం చేపట్టి ఒకటి పూర్తి చేయగా, పట్టణ ప్రగతి కింద ఒకటి,స్పెషల్ గ్రాంట్ కింద ఒకటి,రెండు వైకుంఠ ధామం లు పురోగతి లో నున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాందుర్గా రెడ్డి వివరించారు.అదే విధంగా పట్టణ ప్రగతి లో ట్రీ పార్క్ లు వార్డ్ కు ఒకటి చొప్పున 12 వార్డ్ లలో ఏర్పాటు చేయాలని చేపట్టగా ఆరు వార్డ్ లలో పూర్తి చేసినట్లు, ఆరు వార్డ్ లలో స్థలం గుర్తించినట్లు తెలుపగా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలు ఏర్పాటు పై సమీక్షించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, మేనేజర్ నుజహత్ ఫాతిమా, జూ అసిస్టెంట్ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-దేవరకొండ

ఆర్థిక ఇబ్బందులతో సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన దేవరకొండ మండలం చింతబావి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతబావి గ్రామ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన 480 ఓట్లు ఉన్న గ్రామపంచాయతీకి 2019 ఎన్నికలలో పోటీ చేసి గెలిచారు.ఎన్నికల సమయంలో దాదాపు రూ.10లక్షల వరకు అప్పులు చేశారు.సర్పంచ్‌గా గెలుపొందిన వెంటనే 30 గుంటల భూమి అమ్మి రూ.3 లక్షల అప్పులు తీర్చారు.రూ.మరో రూ.7 లక్షల అప్పులు తీర్చాల్సి ఉంది.దీనికి తోడు గ్రామంలో కొన్ని అభివృద్ధి పనులు చేయడంతో రూ.4.50 లక్షలు ఎంబీ చేసినప్పటికీ బిల్లులు రాకపోవడం, మరో రూ.4.80 లక్షలు ఎనర్జీ ఎస్ కింద సీసీరోడ్డు నిర్మాణపనులు చేపట్టారు.వీటికి బిల్లు రాకపోవడంతో అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి భారం పెరిగిపోయింది.చిన్న గ్రామపంచాయతీ కావడంతో ప్రతినెలా రూ.30 వేలు ప్రభుత్వం నుండి వస్తున్నప్పటికీ ట్రాక్టర్ బాకీ ఉంది. కరెంటు బిల్లు ,ఇద్దరు గ్రామపంచాయతీ వర్కర్లకు వేతనాలకు సరిపోతుంది.నీటి సరఫరాకు కావాల్సిన విద్యుత్ మోటార్ కాలిపోయిన, వీధిలైట్లు పోయిన, ట్రాక్టర్లు డీజిల్ పోయించాలంటే అప్పులు చేయక తప్పడం లేదు.రూ.20 లక్షల వరకు అప్పులయ్యాయి.అప్పులు ఇచ్చిన వారి నుండి ఒత్తిడి పెరగడం, తనకున్న మరో రెండు ఎకరాల భూమి అమ్మలేక, అప్పులు కట్టే పరిస్థితి లేక మనస్థాపానికి గురై సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.తనకున్న రెండెకరాలతో పాటు మరో రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట వేసినప్పటికీ పెట్టుబడి మాత్రమే వచ్చింది.

పంటలను పరిశీలించిన ఏడీఏ ఎల్లయ్య

నవతెలంగాణ-నాంపల్లి


యాసంగిలో రైతులు సాగు చేసిన పంటల పరిశీలనలో భాగంగా మండలంలోని బ్రాహ్మణగొరారం రెవెన్యూ పరిధిలో పంటపొలాలను మంగళవారం మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య పరిశీలించారు.వరి ,ఇతర పంటలను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించారు.యాసంగిలో రైతులు సాగు చేసి పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేసి పంట వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.పంటలో సూక్ష్మ పోషకలోపాలు కనిపిస్తే ఫార్ములా-4 ఏ-2 గ్రాములు/1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, రైతులు రాజయ్య, ఆరోగ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాదచారులదారిని అక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

వాణిజ్య సముదాయాల ముందు పాదచారులు నడిచే దారిని ఆక్రమించి వ్యాపారం చేస్తే చట్టరీత్యా కఠినచర్యలు ఉంటాయని గుడిపల్లి ఎస్సై ఎ.రంజిత్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని కోదాడ -జడ్చర్ల 167 జాతీయ రహదారిపై అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఇరువైపులా పాదచారుల కోసం నిర్మించిన ఫుట్‌ఫాత్‌ను ఆక్రమించుకొని వ్యాపారం చేయడం వలన పాదచారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.పాదచారులు రోడ్డుపై నడవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.వాణిజ్యసముదాయాల ముందున్న రేకులషెడ్లను, చిన్న డబ్బాలను తొలగించాలని వారికి నోటీసులు జారీ చేశామన్నారు.మూడు రోజులలో వాటిని తొలగించి, ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు,సంబందిత అధికారులు తమ శాఖలకు సహకరించాలని కోరారు.



సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి


నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే గ్రామాలన్ని అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కొత్తబాయి గ్రామంలో నిర్వహించినటువంటి మన ఊరు- మన ప్రభుత్వం మన పథకాలు అనే కార్యక్రమంలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించేటటువంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.దస్రునాయక్,సర్పంచ్ జబ్బు యాదయ్య, ఎంపీటీసీ రాణి రాజు, సర్పంచులు భీమ్‌సింగ్ అనిత రాములునాయక్, ఉపసర్పంచ్ చంద్రయ్య, సురేష్, తులసీరామ్, వెంకటయ్య ఆంజనేయులు యాదయ్య పాల్గొన్నారు.

దీర్ఘవ్యాధులకు ఉచిత మందులు పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఔషధాల కిట్లను అందిస్తున్నారని జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో డయాబెటిక్ పేషెం ట్లకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైపర్‌టెన్షన్, డయాబెటీస్,క్యాన్సర్ రోగులకు నెలనెలా మందులు ఇస్తున్నందున్న ఏకైక ప్రభుత్వం



తమదేనన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,ఎంపీటీసీ సదానందం, బీఆర్‌ఎస్ మైనారిటీ నాయకులు ఎండి.ఖాలేద్, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

గిరిజనసంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా శ్రీనునాయక్

నవతెలంగాణ-దామరచర్ల

గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా దామరచర్ల మండలంలోని మంగళ్‌దుబ్బతండా గ్రామానికి చెందిన ధీరావత్ శ్రీనునాయక్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్థలాలలో అర్హులైన గిరిజనులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టించాలని కోరారు.గిరిజనతండాలకు అభివృద్ధి బోర్డు , జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.శ్రీనునాయక్ ఎన్నిక పట్ల ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్,వీరన్న,జగన్, శ్రీను, రాజు, నవీన్,తరుణ్ హర్షం వ్యక్తం చేశారు.



ప్రమాద బాధితురాలికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ మహిళా యూత్ కాంగ్రెస్ నాయకురాలు దేవిక ఇటీవల ప్రమాదానికి గురైంది. మంగళవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధనమ్మ, రాజశేఖర్, వంటేపాక సతీష్, నక్షత్, నల్గొండ సాయి, పందిరి సతీష్ పాల్గొన్నారు.

భారత జవాన్లకు నివాళి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పుల్వామ దాడిలో మరణించిన భారత జవానుల కోసం, వారి ఆత్మ కు శాంతి చేకూరాలని ఎన్జీ కళాశాలలోని నేషనల్ క్రెడట్ క్రాప్స్ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణ శ్యామ్ మాట్లాడుతూ సైనికులు దేశ సేవలో నిమగ్నమై దేశాన్ని సంరక్షిస్తున్నారని, వారి త్యాగం మర్చిపోలేనిదని అన్నారు. దేశమే వారి కుటుంబంగా భావించి రక్షిస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణ కౌండిన్య యాదగిరి రెడ్డి, దుర్గాప్రసాద్, ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.



యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-నలగొండ

ప్రస్తుత సమాజంలో యువతను చెడుదారి పట్టించడం కోసం మతోన్మాద భావాజాలం ముందుకు వస్తుందని, యువత మతోన్మాద భావాజాలానికి ఆకర్షితులై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ప్రముఖ విద్యావేత్త బండారు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్టే ఇన్ హోటల్లో డీవైఎఫ్ఐ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో మొదటిరోజు ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ మతోన్మాద భావజాలం రోజురోజుకు పెరిగిపోతూ యువత మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లిస్తూ భారతదేశ సంస్కృతిని సాంప్రదాయాలను వక్రీకరించే పద్ధతిలో చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ యువత మెదలలోకి మతోన్మాదాన్ని ఎక్కించాలని కుట్ర జరుగుతుందని,దీనిని యువత పసిగట్టి మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను దేశం మీద ప్రయోగించి దేశ లౌకిక విధానాన్ని దేశ సమైక్యతను దెబ్బతీయాలని కుట్ర ఆర్‌ఎస్‌ఎస్ ముసుగులో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. కులాల పేరుతో మతాల పేరుతో మనుషుల మధ్య ఐక్యతను దెబ్బ తీసే విధంగా బీజేపీ ప్రభుత్వ పాలన విధానం కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ జీడీపీని పెంచుతుంది అని అనడం సిగ్గుచేటన్నారు.విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక అనేక మంది యువత ఎదురుచూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్ ఎస్ కె బషీర్, శివవర్మ, గడ్డం వెంకటేష్, ఎండి జావిద్,బోయిళ్ళ నవీన్, జగన్, రోషిని ఖాన్, కిరణ్, జిల్లా కార్యదర్శులు ప్రవీణ్, నల్గొండ జిల్లా నాయకులు గుండాల నరేష్, కోట్ల అశోక్ రెడ్డి ,లాది కార్తీక్, కర్లపూడి రాము, ఆమనగంటి వేణు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ సహకారం

నవతెలంగాణ-పాలకవీడు

మండలపరిధిలోని మూసోడ్డు సింగారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న రాములవారిగుడికి జెడ్పీటీసీ బుజ్జిమోతీలాల్‌నాయక్ రూ.10 వేల ఆర్థికసాయంతో పాటు ఎంపీ సహకారంతో 200 బస్తాల సిమెంట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారని సర్పంచ్ మోతీలాల్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ జెడ్పీటీసీకి కృతజ్ఞతలు



తెలిపింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్ రావుల కోటయ్య, కాంగ్రెస్ నాయకులు భూపాల్‌రెడ్డి, చింతలచెర్వు కోటయ్య, షేక్ రాజబుడె, కందిమల్ల సైదులు, షేక్‌ఇమామ్‌సాహెబ్, షేక్‌బషీర్, నకిరేకంటి శ్రీరాములు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

గ్రామ మపంచాయతీ కార్మికుల సమస్యలపై జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.రాంబాబు కోరారు.మండలకేంద్రంలో సీఐటీయూ, ప్రజాసంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని,కనీస వేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.పంచాయతీ సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా పాండునాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్,సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, మండల నాయకులు పొలిశెట్టి రాము పాల్గొన్నారు.



ఘనంగా చల్లా లక్ష్మీకాంత్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా లక్ష్మీకాంత్ పుట్టినరోజు వేడుకలు పలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి రోగులతో పాటు వారి సహచరులకు అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొని పలువురు పేదలకు కుట్టుమిషన్లు, నిత్యావసర సరుకులు బియ్యంతో పాటు పేదింటి మహిళ వివాహ నిమిత్తం ఆర్థికసహకారం అందజేశారు.కేసారం శివాలయానికి మహాశివరాత్రి సందర్భంగా గుడి రంగుల నిమిత్తం విరాళం, జమ్మిగడ్డలోని సాయిబాబా దేవాలయానికి కుర్చీలు అందజేశారు.పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మంత్రి లక్ష్మీకాంత్‌తో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పేదలకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మంత్రి అన్నం వితరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వామ్యం కావాలన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు బంధువులు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపి బొకేలు, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, ఉప్పలఆనంద్,నెమ్మాదిభిక్షం, మొరిశెట్టి శ్రీనివాస్,డాక్టర్. రామ్మూర్తియాదవ్, జ్యోతికర్నాకర్, ఆకుల లవకుశ,బత్తుల రమేష్, జానీ, సుంకరిరమేష్, బండారు రాజా, తోటశ్యామ్, రాచర్ల కమలాకర్,తండు శ్రీను,భైరబోయిన శ్రీను పాల్గొన్నారు.

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-మునగాల

నిరంతరంగా వ్యవసాయానికి విద్యుత్‌ను సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.రైతులకు 24గంటల కరెంటు అందించాలని కోరుతూ మంగళవారం ఏడీఏ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతలు అధికమయ్యాయన్నారు.కోతలతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. వేలాది రూపాయల పెట్టుబ డులు పెట్టిన రైతులు దివాళా తీసే పరిస్థితులు దాపురించాయన్నారు.బోరు బావులకు 24 గంటలు కరెంటు సరఫరా చేస్తామని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదని చెప్పారు.కరెంటు కోసం రై తులు పోలాల వద్ద పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.హై వోల్టేజీ, లోవోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు



ఆత్మకూర్‌ఎస్‌లో...

కాలిపోతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు.అనంతరం విద్యుత్ ఏడీఏకు వినతిప్రతం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా,పార్టీ మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి,బట్టు నాగయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, రైతుసంఘం మండల కమిటీ సభ్యులు ఎలక జాన్ రెడ్డి, మల్లారెడ్డి, ధర్మయ్య,



మునగాలలో..

వీరస్వామి, వీరబాబు, నందిగామ సైదులు, వట్టెపు చిన్నసైదులు, గుర్వయ్య పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి

రైతుసంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి

ఆత్మకూర్‌ఎస్ : అప్రకటిత విద్యుత్‌కోతను నివారించి రైతులకు 24 గంటల విద్యుత్ వ్యవసాయానికి అందించాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈవిషయమై మంగళవారం ఆత్మకూర్‌ఎస్ సబ్‌స్టేషన్ ముందు రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వం విద్యుత్ కోతలను నివారించి రైతులకు 24 గంటల పాటు కరెంట్‌ను ఉచితంగా సరఫరా చేస్తామని వాగ్దానం చేసి, ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు.జిల్లా వ్యాప్తంగా కొంతకాలంగా వ్యవసాయరంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధించడం మూలంగా లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. జిల్లావ్యాప్తంగా యాసంగి వరినాట్లు విస్తారంగా చేశారన్నారు.విద్యుత్‌కోతతో ఎక్కడికక్కడ నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు.దీంతో రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అవిరే అప్పయ్య,మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, దండ శ్రీనివాసరెడ్డి, విజయ్‌రెడ్డి, ఎరుకల నాగరాజు, యాతాకుల మల్లయ్య, పాల్గొన్నారు.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్: వ్యవసాయానికి 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి,మండల కార్యదర్శి పోసణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆపార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ ఆయకట్టుపరిధిలోని నియోజకవర్గంలో 30 వేల ఎకరాలకుపైగా విద్యుత్ మోటార్లపై ఆధారపడి వరి పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు.ఇటీవల ఏర్పడిన విద్యుత్ కోతల వలన పంటలు



హుజూర్‌నగర్‌లో...

ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు తుమ్మ కొమ్మ యోన, రేపాకుల మురళి,సీనియర్ నాయకులు పాశంవెంకటనారాయణ, పాశంవీరబాబు, పిట్టల నాగేశ్వర్‌రావు, శీలం వెంకన్న, చింతకుంట వీరయ్య, మీగడరాములు, షేక్‌సైదా, సిద్దులవెంకటయ్య, వట్టికూటి శ్రీను, తంగేళ్ల గోపరాజు, పారుపల్లిశ్రీనివాస్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఆవుల సైదులు ,గడ్డంఅంజయ్య, కుక్కడపువెంకన్న, నక్కనబోయినశంకర్, నకినబోయిన శంభయ్య సాంబయ్య, వల్లపుదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బత్తినిరాములు ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బత్తిని రాములు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి,బత్తిని రాములు సతీమణి అక్కమ్మ కోరారు.మంగళవారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన 24వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.బత్తిని రాములు హుజూర్‌నగర్ డివిజన్ కార్యదర్శిగా పేదల పక్షాన అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.అనేక గ్రామాల్లో వ్యవసాయ కూలీల రేట్లు పెంచే విషయంలో రైతు సంఘం నాయకుడిగా అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు.కుటుంబం కంటే పార్టీ ముఖ్యమని చెప్పి పార్టీలో అనేకమందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప నేతగా చరిత్రలో నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా,రేపాకులమురళి, పాశంవెంకట్‌నారాయణ, పిట్టలనాగేశ్వర్‌రావు, పట్టణ కమిటీ సభ్యులు శీలం సాంబయ్య, వెంకన్న, ఆవాజ్ షేక్ సైదా, బత్తిని, సోమయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరికి చేరుకున్న పిడిశెట్టి రాజు సైకిల్‌యాత్ర

నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి (తిరుమల తిరుపతి వెంకన్న దేవస్థానం) వరకు సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామం పీవీ నర్సింహారావు కాలనీ నుండి, చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పిడిశెట్టి రాజు సైకిల్‌యాత్ర చేపట్టారు.సీఎం కేసీఆర్‌కు ఇష్టదైవమైన కొనాయిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి బయల్దేరారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లాలోని తుంగతుర్తి మండలానికి చేరుకుంది.యాత్రకు బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కందుకూరి లక్ష్మయ్య సంఘీభావం తెలిపారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వి.సుభాష్‌చంద్రబోస్‌నేత, దాయమని, శంకర్, సాయిమనోజ్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది.మండల వ్యాప్తంగా కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని,వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు.పై అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ పేర్కొన్నారు.ఎస్సారెస్పీ కాలువల కింద రెండుసార్లు పాస్‌బుక్ నుంచి భూములు తొలగించడం జరిగిందని సభ దృష్టికి చందుపట్ల ఎంపీటీసీ కోడి బండ్లయ్య తీసుకొచ్చారు.తహసీల్దార్ రంగారావు మాట్లాడుతూ అలాంటి సమస్య ఉన్న వాళ్ళు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ చేసుకోవాలని చెప్పారు. కొత్త రేషన్ కార్డులకు మీ సేవలో దరఖాస్తు చేసుకోని వాటిని తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు.ఆయా శాఖల అధికారులు తమ నివేదికను సమావేశంలో చదివి ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలపై సమాధానం ఇచ్చారు.గ్రామ పంచాయతీలల్లో తమ సంతకం పెట్టకుండా సర్పంచులు తీర్మానాలు పంపుతున్నారని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు విడుదల చేస్తున్న నిధులను గ్రామ పంచాయతీ సర్పంచులతో పాటు కలిపి మంజూరు చేయాలని ఎంపీటీసీలు, ఎంపీపీ, ఎంపీడీఓను కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మీ తహసీల్దార్ రంగారావు, ఎంపీఓ గోపి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలం దురాక్రమణకు కాకుండా కాపాడాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 16, 17 వార్డులకు సంబంధించి ఫీర్లకొట్టం వీధిలో 13-20 సర్వే నెంబర్లలో గల మున్సిపల్ స్థలం దురాక్రమణకు కాకుండా కాపాడాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆయా వార్డుల ప్రజలు ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే సైదిరెడ్డి స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు.ఈ స్థలంలో గతంలో మున్సిపల్‌వాటర్ ట్యాంకు ఉండేదని ,ఆ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అధికారులు కూల్చివేశారన్నారు.ఉన్న ఖాళీ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని చుట్టూ కర్రలు పాతి తమదే స్థలమని చెప్పుకోవడం అన్యాయమన్నారు.ఈ స్థలం మున్సిపల్ పరిధిలోని ఉందంటూ గతంలో అధికారులు బోర్డు ఏర్పాటు చేశారన్నారు.కానీ కావాలని కొంతమంది కర్రలు పాతడం అన్యాయం అన్నారు మున్సిపల్



అధికారులు ఏమాత్రం ఆలస్యం లేకుండా లేకుంటే వెంటనే స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినట్టు తెలిసింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల రాము, రాగి రాజశేఖర్, రాజభద్రయ్య,శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్న మధ్యతరహా పరిశ్రమలు నిలబడలేక పోతున్నాయి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో 40ఏండ్లకు ముందే పారిశ్రామిక వాడ ఏర్పడిందని కానీ మౌలిక వసతులు లేక చిన్న మధ్యతరహా పరిశ్రమలు నిలబడలేక పోయాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.రాష్ట్ర కమిటీలో భాగంగా పట్టణ ఇండస్ట్రియల్ ఏరియా శాంతినగర్‌లో ఎస్‌బీఎం టెక్నాలజీలో సీఐటీయూ అధ్వర్యంలో నిర్వహించిన పారిశ్రామిక కార్మిక సర్వేలో ఆయన మాట్లాడారు.ఈ ప్రాంతంలో సువెన్ ఫార్మాకంపెనీ, సుధాకర్ పీవీసీ కంపెనీ, చిన్న చిన్న ఇంజనీరింగ్, రైస్ ఇండస్ట్రీ మార్బుల్, బ్రిక్స్, సామిల్స్,దాల్‌మిల్లు, పరిశ్రమల్లో రోజూ వారి సీడబ్ల్యూ హమాలీలు, పర్మినెంట్, కాంటాక్ట్ పద్ధతిలో 6వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నాంని తెలిపారు.వారికీ పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు లేవన్నారు.అదేవిధంగా పనిగంటలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పని చేయాల్సి వస్తుందని తెలిపారు.ఇదేంటని అడిగే పరిస్థితి లేదని యాజమాన్యాల ఇష్టాఇష్టాలపై ఆధారపడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సేఫ్టీ పరికరాలు లేవన్నారు.పట్టణంలో స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్లల్లో ఉండి కనీసవేతనం కొరవడి కుటుంబాలు గడవని పరిస్థితి ఉందన్నారు..ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు.శాంతినగర్ పారిశ్రామిక వాడలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.కనీసవేతనం అమలు చేయాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మహిళ కార్మికులకు యాజమాన్యాలు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలన్నారు.ప్రతి కార్మికులకు యూనిఫాం, బోనస్ ఇవ్వాలని కోరారు.మార్చి ఒకటిన హైదరాబాద్‌లోని పారిశ్రామిక కమిషనర్ కార్యలయం ముందు నిర్వహించే 24 గంటల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వల్లపుదాసు సాయికుమార్, నాగేశ్వరాచారి, మహేష్, ప్రవీణ్,సాయికృష్ణ, షేక్ యాకుబ్ పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళిక

- పట్టణంలో జంక్షన్ పనులు త్వరలో పూర్తి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మున్సిపల్ పరిధిలో చేపట్టిన అన్ని పనులను మే మాసంతానికి పూర్తి చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో పట్టణంలోని మున్సిపల్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, వైస్‌చైర్మెన్ వైటీడీఏ రిటైర్డ్ ఐఏఎస్ కిషన్‌రావుతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా ఎక్కడ కూడా పనులలో అధికారులు రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. పట్టణాల సుందరీకరణలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.సద్దుల చెరువు వద్ద గల 5 ఎకరాల అన్ని మౌలిక వసతులతో ఫుడ్‌కోర్ట్, బోటింగ్, ప్రజలకు వినోదాన్ని పంచే విధంగా సుందరీకరణ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వారంలో సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. ఇప్పటికే పట్టణంలో పీఎస్ఆర్ సెంటర్, రాఘవ ప్లాజా వద్ద జంక్షన్‌ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.వారంలో పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్టీఆర్ పార్క్ వద్ద గల జంక్షన్ పనులు త్వరగా పూర్తిగి చేయాలని మంత్రి ఆదేశించారు. పుల్లారెడ్డి, దురాజు పల్లి చెరువులను ట్యాంక్‌బ్యాండ్‌లుగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గూగుల్ మ్యాప్ ద్వారా సద్దుల చెరువును పరిశీలించి మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, ఎస్.మోహన్‌రావు, డీఆర్‌ఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ రామనుజులరెడ్డి, ఈఈ నీటిపారుదల జగ్గనాయక్, తహసీల్దార్ వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తాం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-కోదాడరూరల్

మాదిగలకు నమ్మక ద్రోహం చేసి బీజేపీ తెలంగాణలో ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్ అధ్యక్షతన ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించినఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల అత్యవసర జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి ఎన్నో బిల్లులను,రాజ్యాంగ సవరణలను పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకుంటున్న బీజేపీ ఒక్క ఎస్సీ వర్గీకరణ పట్ల మాత్రమే నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు.29 ఏండ్లుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపి, కేంద్రంలో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా బీజేపీ వ్యవహరించడం నమ్మకద్రోహానికి నిదర్శనమన్నారు.ఎస్సీ వర్గీకరణ చేయకుండా బీజేపీ నేతలు ఏ మొహం పెట్టుకొని మాదిగల ఓట్లు అడగడానికి వస్తారని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నది మాదిగలు మాత్రమేనన్నారు.అలాంటి మాదిగలకు నమ్మక ద్రోహం చేసి బీజేపీ తెలంగాణలో ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తామన్నారు.మాదిగలను నమ్మించి మోసం చేసిన బీజేపీ మాత్రమే మాదిగలకు ఏకైక రాజకీయ శత్రువు అని అన్నారు.కనుక బీజేపీ నేతలను మాదిగ వాడల్లోకి రానివద్దన్నారు.మాదిగ బిడ్డలంతా ఏకతాటి మీద ఉండి బీజేపీ మీద యుద్ధం చేయాలని కోరారు.మాదిగల ఆకాంక్షను పట్టించుకోకుండా, ఇంకా నమ్మక ద్రోహానికి పాల్పడితే మాదిగల చేతిలో బీజేపీకి రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు.రేపు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజుమాదిగ, ఎంఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్‌మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతిమాదిగ, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్య, ఎంఎస్పీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజుమాదిగ, ఎంఈఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము,వడ్డేపల్లి కోటేష్, కొత్తపల్లి అంజయ్య, వడ్డేపల్లి రామకృష్ణ, పిడమర్తి వెంకట్రావు,ఏపూరి సత్యరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ వివాహాలతో కులరహిత సమాజం సాధ్యం

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-కోదాడరూరల్

కుల,మతాంతర ఆదర్శ వివాహాలతోనే కులరహిత సమాజం సాధ్యమవుతుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు.మంగళవారం పట్టణంలోని నయానగర్‌లో ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం చేసుకున్న ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య-సుజాత,జర్నలిస్టు కోట రాంబాబు-లక్ష్మీ,కందుల పాపయ్య-వెంకటరావమ్మ దంపతులను సన్మానించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం,ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలన్నారు. కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను ప్రభుత్వాన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించడం కోసం ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఆదర్శ వివాహాలను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం పారితోషికాన్ని పెంచి సమసమాజ స్థాపనకు పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జంగపల్లి సాయి, మొలుగూరి నాగరాజు పాల్గొన్నారు.



భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సోమప్ప జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను తహసీల్దార్ సరిత ఆదేశించారు.నేరేడుచర్ల మండలపరిధిలోని సోమారం బూర్గులతండా గ్రామా పంచాయతీ పరిధిలో ఉన్న సోమప్పజాతర ఈ నెల 17నుండి 20వరకు ఉన్న సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయం వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర వసతులు కల్పించాలన్నారు. ట్రాఫిక్‌సమస్యను పరిష్కరించాలన్నారు. భారీ వాహనాలను ఆలయం దగ్గరకు అనుమతించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్‌కుమార్, ఆలయ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, ఎంపీడీఓ శంకరయ్య, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి, విజయకుమారి, డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి,ఆ లయ ఇన్స్పెక్టర్ రమేశ్, ఆర్‌అండ్‌బీ ఏఈ శివకుమార్, ఎన్నెస్పీ ఏఈ, పీహెచ్‌సీ వైద్యులు, సర్పంచ్ రోజా నాగునాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఏ-1 ఫంక్షన్ హాల్‌లో గత నెల 11, 12 వ తేదీలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలకు నిర్వహించారు.అందులో ప్రతిభ కనబరిచిన వారికి ఆ పార్టీ నాయకులు సరికొప్పుల నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు పవన్,కొమ్మరాజు శ్రీను, సట్టు చందు, సాయిచరణ్, నర్సింహ, కర్నాకర్ పాల్గొన్నారు.

16న మహిళలకు చెస్ పోటీలు

నవతెలంగాణ - భువనగిరి

ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని మహిళలకు జిల్లా స్థాయి చెస్ పోటీలు ఈ నెల 16న ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ కార్యాలయములోని జిల్లా యువజన , క్రీడల శాఖ నందు నిర్వహించనున్నట్టు క్రీడల, యువజన శాఖ జిల్లా అధికారి.కే.ధనుంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారిని ఈ నెల 17న ఎల్.బి స్టేడియం, హైదరాబాద్ నందు జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించనున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే మహిళలు ఈ నెల15న సాయంత్రం 05:00 గంటల లోపు తమ పేరును జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము అధికారి వాట్సప్ నెంబర్ 8309992451 ు పంపించి నమోదు చేసుకోవాలని కోరారు

సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ 15 ప్రతి తండాలో బోగ్ బండాల కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర నాయకులు రవి నాయక్, మోహన్ నాయక్, మెగావత్ శేఖర్ నాయక్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ,కౌన్సిలర్ వెంకట్ నాయక్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



అంజయ్యకు నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం సీపీఐ(ఎం) 2వ వార్డు శాఖ కార్యదర్శి బాతరాజు దశరథ తండ్రి బాతరాజు అంజయ్యకు సోమవారం గుండెపోటు రావడంతో చికిత్స కోసం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అంజయ్య మంగళవారం మృతిచెందాడు. అంజయ్య భౌతికకాయంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, నాయకులు బత్తుల దాసు, ఎర్ర ఊషయ్య, యుగంధర్‌రెడ్డి, వెంకటేష్ ఉన్నారు.



పల్లె దవాఖాన ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గడి ఆవరణంలో పల్లె దావకానను డాక్టర్ భరత్ ,గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్లు రాధిక, లలిత,స్వరూప, నిలవేని, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -వలిగొండరూరల్

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ తో పాటు ఆరుగురు చేపట్టిన రాష్ట్ర పాదయాత్ర ఈనెల 15 నుండి 21 వరకు జిల్లాలో సాగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూజిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ,గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం పాదయాత్ర పోస్టర్‌ను పులిగిల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు నిత్యం కష్టపడి పనిచేస్తున్న ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని ,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, పిఎఫ్ ,ఈఎస్ ఐ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న పాదయాత్ర లో అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈనెల 19న జిల్లా కేంద్రంలో బహిరంగ సభ జరుగుతుందని పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, దొడ్డి బిక్షపతి, మారబోయిన నర్సింహ, సాలయ్య, జగతయ్య, రామలింగం,ఎల్లయ్య,జంగమ్మ,సంతోష,వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలోకి రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వహించబోయే ఉత్సవ కార్యక్రమాల ప్రచార మంగళారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిలువేరు జంగయ్య ప్రధాన కార్యదర్శి చిలువేరు మురళి,కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, నాయకులు బొడ్డుపల్లి యాదయ్య,చిలువేరు ముత్యాలు, కృష్ణ, చిలువేరు రమేష్, చిలువేరు సోమయ్య ఎండి.మోసా ఖాన్, చిలువేరు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో డీవైఎఫ్ఐ సమగ్ర సర్వే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కోసం మంగళవారం డీవైఎఫ్ఐ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఆసుపత్రిలోని వైద్యులు, రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రి పూర్తిగా సమస్యల నిలయంగా ఉందన్నారు. ఆసుపత్రిలో 16 మంది డాక్టర్లు అవసరం ఉండగా ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెరుగైన వైద్యం అందకపోవడం వల్ల ప్రయివేట్ వైద్యం తీసుకోవాల్సి వస్తుందన్నారు. పరీక్షలకు సంబంధించి ల్యాబ్ కొరత,



పూర్తిస్థాయిలో పరీక్షలు అందుబాటులో లేవన్నారు. రోజువారిగా 200 మంది ఓపీతో నడుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిని తక్షణమే 100 పడకల ఏరియా ఆసుపత్రిగా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సర్వేలో ఆ సంఘం మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు దేప రాజు, సామిడి నాగరాజురెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, బోదాసు వెంకటేశ్, ఎస్‌కె.మదార్, చింతకింది సుందర్ ఉన్నారు.

వికలాంగులకు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్



నవతెలంగాణ- రామన్నపేట

ఇంటి స్థలంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నాగు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ స్థలం లేని వాళ్లకు స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరారు. ప్రతి వికలాంగునికీ అంతోదయ రేషన్ కార్డు 35 కిలో బియ్యం ఇవ్వాలని, ప్రతి వికలాంగునికి వికలాంగులు పెన్షన్ 10వేల రూపాయలకు పెంచాలని, ప్రతి వికలాంగునికి వికలాంగుల బంధు 12 లక్షల 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కంటిని అనుకున్నారు. గౌరవ అధ్యక్షులు పిండిపూలు వెంకన్న, అధ్యక్షులు నాగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గిరికల లింగస్వామి, ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీను, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, నోముల రవి వర్మ, క్రాంతి కుమార్, సహాయ కార్యదర్శులు తాటిపాముల జంగయ్య, వనం ఆంజనేయులు, వనం విజయలక్ష్మి, భాష మల్ల యాదయ్య, కోశాధికారి కుందూరు వెంకటేశం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాల అంజయ్య చారి, పలసం పరశురాం, కన్నబోయిన మంగమ్మ, కన్నబోయిన సత్యనారాయణ, అంజయ్య, కోటయ్య, ధనలక్ష్మి, బిక్షం పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మండల వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ వెంటనే ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఫిలాయిపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి తిరిగి ప్రజా విరాళాలను సేకరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలలోని చాలామంది నిరుపేదలు ఉన్న వారి కనీసం రేషన్ బియ్యం లేక ఎంతోమంది పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితి అన్నారు. అర్హులైన వారందరికీ వెంటనే రేషన్ కార్డులను మంజూరు



చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి శాఖ కార్యదర్శి మార్త సత్యనారాయణ మండల కమిటీ సభ్యులు మంచాల మధు పాల్గొన్నారు .



బిక్షపతికి నివాళి

నవతెలంగాణ-వలిగొండరూరల్

చిన్నతనంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరి తన జీవితాంతం కమ్యూనిస్టుగా బతికిన గొప్ప వ్యక్తి బంధారపు బిక్షపతి అని ఆయన మరణం సీపీఐ(ఎం) ఉద్యమానికి తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బందారపు బిక్షపతి పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, రెడ్లరేపాక శాఖ కార్యదర్శి జువ్వగాని చంద్రయ్య,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

గ్రామపంచాయతీ కి చెందిన 35.15 ఎకరాల భూమిని, గ్రామపంచాయతీ పేరుమీద నమోదు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సర్పంచ్ ఒగ్గు గణేష్ పలువురు పాలకవర్గ సభ్యులు వినతి పత్రం అందజేశారు.2007లో ఓసియన్ ప్రెస్టేజ్ యజమాని వెంకటేశ్వర రావు ప్రెస్టేజ్ ఎవెన్యూస్ లిమిటెడ్ పేరుతో రాచకొండ గ్రామంలో 199 ఎకరాల్లో బీ1 బ్లాక్,154.30 ఎకరాల్లో బీ2 బ్లాకులుగా లేఔట్ చేసి గ్రామపంచాయతీ అనుమతి పొందినట్లు పేర్కొన్నారు. రాచకొండ గ్రామపంచాయతీ కి చెందిన 35.15 ఎకరాల భూమిని, గ్రామపంచాయతి పేరుమీద నమోదు చేయాలని కోరారు.

ప్రజాగోస భరోసా కార్నర్ సమావేశం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం ఆంజనేయ స్వామి దేవాలయం, బొడ్రాయి వద్ద ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశం శక్తి కేంద్రం అధ్యక్షుడు జూల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, జూకాంటి కృష్ణ, మైదం భాస్కర్ పాల్గొన్నారు.

బస్టాండ్ యథావిధిగా కొనసాగించాలి

- ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట అఖిలపక్షం ధర్నా

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట పట్టణం లో ఉన్న బస్టాండ్ ను యదాతథంగా కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడూతు పట్టణంలోని బస్టాండు పట్టణ మండలంలోని గ్రామాల ప్రజలకు యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉందన్నారు. 50 ఏండ్ల క్రితం అన్ని రకాలుగా ఆలోచించి బస్టాండ్ డిపో ఇక్కడ నిర్మాణం చేపట్టారని,ఆనాడు ప్రభుత్వ భూమితో పాటు కొంతమంది రైతులు నుండి భూములను కొనుగోలు చేసి బస్టాండ్ డిపోను ఏర్పాటు చేశారని తెలిపారు.. బస్టాండ్ పట్టణంలోని నడి మధ్యన ప్రజలందరి ప్రయాణానికి సౌకర్యంగా ఉందన్నారు. బస్టాండులో బస్సు దిగగానే కాలినడకన, మెట్ల దారిన కొండపైకి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.బస్టాండ్ ఆధారంగా వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని బస్టాండ్ ఇక్కడ నుంచి తరలించడం వలన,బస్సులు ఆపకపోవడం వలన ప్రజలు ఉపాధి కోల్పోయి నష్టపోతుంటే భక్తులు సరైన సౌకర్య వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఆర్టీసీ బస్టాండ్ యధావిధిగా ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ కాటబత్తిని



ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మంద శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ ముకర్ల మల్లేశం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,బిజెపి నాయకులు బెలిదే అశోక్, బబ్బూరి శ్రీధర్, బందారపు బిక్షపతి, పేరబోయిన మహేందర్, గుండ్లపల్లి శ్రీరామ్, బట్టు సతీష్ రాజ్, బండి జంగమ్మ, బండి అనిల్,బొజ్జ సాంబేష్, గుండు నరసింహ, గుండ్ల నరేష్, జీ దేవేందర్, ఏస్ కే మన్సూర్ పాషా,కే శేఖర్,పి బంగారి, బి.శ్రీనివాస్, కృష్ణ, కర్ణాకర్, వెంకటేష్,ముత్యాలు ఉమాపతి, లక్ష్మీనారాయణ, రాజు, నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

21 నుండి యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

- 27న ఎదుర్కోలు 28న కల్యాణం
- మార్చి 3న బ్రహ్మోత్సవాల ముగింపు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

తెలంగాణ తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి వచ్చేనెల మూడో తేదీ వరకు జరుగుతాయని దేవస్థానం



ఇన్‌చార్జి ఈవో రామకృష్ణారావు తెలిపారు మంగళవారం కొండపైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 21న స్వస్తివచనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని 27న స్వామివారి ఎదుర్కోలు, 28న స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం ,మార్చి 1న దివ్య విమాన రథోత్సవం ,చేపట్టి మూడో తేదీన అష్టోత్తర శతఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకుతామన్నారు ,స్వామివారి కల్యాణం రోజున ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 21 నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు ఆలయంలో నిర్వహించే అర్జిత సేవలు సుదర్శన నరసింహ హోమం ,నిత్య కల్యాణం ,శాశ్వత బ్రహ్మోత్సవాలను ,తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే ప్రజా ప్రస్థానం పాదయాత్ర

నవతెలంగాణ -ఆలేరురూరల్

ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పే విషయమే ప్రజా ప్రస్థాన పాదయాత్ర అని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యారా నరేష్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో వైఎస్సార్ అధినేత్రి షర్మిలను కలిసి ప్రజా ప్రస్థానం పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోట కొండూరు మండల అధ్యక్షుడు దండు మహేందర్ ,ఆలేరు మండల అధ్యక్షుడు నరసింహ చారి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు తోటకూరి రవి, నాయకులు జెనీమియా .సిద్దేశ్వర్ ,సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వీర జవాన్లకు నివాళి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నాలుగేండ్ల క్రితం పుల్వామా ఘటనలో అమరైన వీర జవాన్లకు మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఎన్‌సీసీ విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విభాగం బ్లాక్ డే నిర్వహించారు.అధికారి దూడల వెంకటేశ్, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రమూకల దాడిలో వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని పేర్కొన్నారు .తదనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికీ సర్టిఫికెట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శేఖర్,హరినాద్ రెడ్డి, యోగేశ్వరరావు, సాంబశివ, ఖాజా అలీ, నవీన్, మురళి, రవి, వేణు, కవిత, మేరీ స్వరూప రాణి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, కాడెట్లు వైష్ణవి, గాయత్రి, పృథ్వి అర్చన, శ్రీజశ్విని, అస్మా అనాస్, భరత్, పూజిత, సౌమ్య, కారుణ్య, రిశిక పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెంబర్‌షిప్ ఎక్స్ పెన్షన్ చైర్మెన్ డాక్టర్ ఎంపాల బుచ్చిరెడ్డి జన్మదిన సందర్భంగా సుమారు పదివేల రూపాయల విలువగల ఆటవస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, రోటరీ ఫోర్ట్ క్లబ్ అధ్యక్షులు మందడి వెంకట్ రెడ్డి లు హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సబర్ కార్ వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, రొటీరియల్స్ బింగి నరేష్, గుండెబోయిన సురేష్ యాదవ్, పంచద్దుల శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఈ నెల 21నజరిగే ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంచు యాకోబు కోరారు..మంగళవారం మండలంలోని మందనపల్లి గ్రామంలో బస్టాండ్ సమీపంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందు, విత్తనాలు, కల్తీ నివారణ గిట్టుబాటు ధరల కోసం సంఘం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టుయు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య, నాయకులు స్వామి ,బిక్షపతి ,భాస్కర్, రామచంద్రయ్య ,మీనయ్య రాములు ,భిక్షపతి, రమేష్ ,యాదగిరి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో హెల్త్ మేళా కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని బస్వాపురం గ్రామంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మంగళవారం హెల్త్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్సిడి కిట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసంక్రమిత వ్యాధులపై దృష్టి సారించిందని, బిపి, షుగర్ ఎన్సిడి కిట్ రూపంలో అందిస్తుందని దీన్ని వ్యాధిగ్రస్తులందరూ వినియోగించుకోవాలని కోరారు . స్థానిక స్కూల్ విద్యార్థినులతో సైక్లతాన్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కస్తూరి మంజుల, మండల వైద్యాధికారి డాక్టర్ యామిని, శృతి, డాక్టర్ రమాదేవి, పర్యవేక్షక సిబ్బంది నవీన్ ,సురేష్ ,మహమున ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన బైకుల ఆవిష్కరణలో హీరో మోటార్స్ ముందంజ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నూతన బైకుల ఆవిష్కరణలో హీరో మోటార్స్ ముందంజలో ఉందని పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. మం కేంద్రంలో మంగళవారం శ్రీ గణేశ మోటార్స్ ఆవరణలో న్యూ మోడల్ హీరో బిగ్ ఎక్స్ 00ఎం టూ వీలర్ను షోరూం అధినేత భీమ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి హాజరై మాట్లాడుతూ హాజరై మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలో హీరో మోటార్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రశంసించారు. వాహనాల మన్నికతో పాటు, వినియోగదారులకి ఎల్లవేళలా సేవాలందిస్తూ అందుబాటులో ఉంటార న్నారు.ఈ కార్యక్రమానికి ఆలేరు ఎస్ ఐ ఇద్రిస్ అలీ , షోరూం నిర్వాహకులు అమరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, కౌన్సిలర్స్ బేతి రాములు, రాయపురం నరసింహులు, దయ్యాల సంపత్ , ఐలయ్య షోరూం సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రానికి చెందిన బోడ హర్ష వర్ధన్‌కు సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన రూ.3లక్షల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం మండల కేంద్రంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, నాయకులు మీర్జా వినాయాత్ బెగ్, బద్దుల రమేష్, కునూరు ముత్తయ్య, బొడ్డు అల్లయ్య, బొక్క పురుషోత్తం రెడ్డి, మామిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్పి నియోజకవర్గ నాయకులు చినపాక రమేష్ పెద్దనాన్న చినపాక యాదయ్య మృతి చెందడంతో బీఎస్పి నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మంగళవారం యాదయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోముల కుమార్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, నోముల చిరంజీవి, మహేష్, ముఖేష్, నోముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ కిట్స్ పంపిణీ చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-నాంపల్లి

బీపీ, షుగర్లతో బాధపడుతున్న వారికి మంగళవారం నాంపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య విధానంలో అనేక రకాలైన మార్పులొచ్చాయన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రిలో వైద్యానికి వెళ్లడానికి భయపడే ప్రజలు నేడు ప్రభుత్వ ఆస్పత్రులకు ఎక్కువగా వైద్య సేవలు పొందడానికి వస్తున్నారన్నారు.52 రకాల పరీక్షలను ఉచితంగా చేసి వారికి తగిన చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మండలానికి 4800 కిట్లు వచ్చాయని,వీటిని అందరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి మండలకన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సయ్యద్ ఇక్బాల్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

21న సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 21న సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆర్డీవో చెన్నయ్య తెలిపారు.మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గిరిజన నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంతు సేవాలాల్ జయంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పనవిజయసింహారెడ్డి, గిరిజన నేతలు చిట్టిబాబునాయక్, హాతీరాంనాయక్, మాన్యానాయక్, రవినాయక్, రవితేజనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

నవతెలంగాణ-చింతపల్లి

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆ సంఘం మండల సమితి సమావేశం వేముల బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కాంతయ్య మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీచట్టానికి తక్కువ నిధులు కేటాయిస్తూ ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి యత్నిస్తుందన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంగలయ్య, సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, నాయకులు ఇద్దిరాములు, లాలయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, నర్సింహ, శ్రీరాములు, శ్రీకాంత్, శంకర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-మర్రిగూడ

బాలల పరిరక్షణకై ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యత వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ సభ్యుల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు.బాల్య వివాహాలు అరికట్టాలని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు.లింగ వివక్ష చూపరాదని,లింగనిర్ధారణ పరీక్షలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లావణ్యకుమారి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్, ఎంఈఓ గురువారావు, మండల సమాఖ్య అధ్యక్షులు గీత, లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్‌యాదవ్,మెడికల్ ఆఫీసర్ తరుణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, యశోధ, డీసీపీయూ సభ్యులు రాములు, తిప్పన్న, కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నిబద్ధతతో చదివి ఉత్తమఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

విద్యార్థులు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో చదివి ఉన్నత స్థాయికి చేరుకొని,చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎన్నార్ఐ డాక్టర్ సముద్రాల శ్రీరాములు అన్నారు.మంగళవారం మండలంలోని గుడిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నార్త్ అమెరికన్ ఇండియా విత్ అసోసియేషన్(ఎన్ఐఏవి), క్రీ.శే. సముద్రాల మల్లయ్య -బంగారమ్మ ట్రస్టుల ద్వారా రూ.2 లక్షలతో విద్యార్థులకు ఉపయోగపడే ప్రొజెక్టర్, ఆట వస్తువులు, గ్రంథాలయ పుస్తకాలను పాఠశాలకు అందజేశారు.అనంతరం ట్రస్ట్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు డాక్టర్ సుశీల, డాక్టర్ శిరీష, స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, నాయకులు బోయ సుధాకర్‌రెడ్డి, అర్వపల్లి నర్సింహ, ఎర్ర యాదగిరి, సముద్రాల ప్రకాష్, సురేష్ ప్రధానోపాధ్యాయులు సాగర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటయ్య ,ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలి

- టప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి

నవతెలంగాణ- నల్లగొండ

రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒకటవ తేదీన జీతాలు ,పెన్షన్స్ చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ భవనంలో జరిగిన టప్రా జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒకటవ తేదీన జీతాలు ,పెన్షన్స్ చెల్లించాలని ప్రతినెల 10వ తేదీ తర్వాత ఆలస్యంగా వేతనాలు రావడం వల్ల బ్యాంకుల్లో గృహ నిర్మాణ వాయిదాలు చెల్లించడం కష్టమవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పెండింగ్ లో ఉన్న రెండు విడుదల కరువుభత్యాన్ని మంజూరు చేయాలని పెన్షనర్లకు అంత్యక్రియలు ఖర్చు 30,000 చెల్లించాలని పెన్షనర్లకు ఆదాయపు పన్ను పరిధి నుండి తప్పించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జిల్లా శాఖ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షతన ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు పి. విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, వాణిశ్రీ, సత్తయ్య ,లింగారెడ్డి, జిల్లా కార్యదర్శులు కోడి మల్లయ్య, కౌసల్య, సిహెచ్ బిక్షమయ్య, గుండాల బిక్షమయ్య ,పుణ్యమూర్తి ,లింగయ్య, పులి, సిహెచ్ చంద్రారెడ్డి ,సిహెచ్ సోమయ్య పాల్గొన్నారు.

తలసేమియా బాధితుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నిడమనూరు

మండలపరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన గాదె క్రిష్ణ చిన్న కుమారుడు హేమంత్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఏకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కట్టెబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం బాలున్ని పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వట్టే మహేష్, చెవులశంకర్,సంద్ర భిక్షం, చేగొండి సైదులు,గాదె సాయి, పొట్టెపాక కల్యాణ్, కొత్తపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు

నవతెలంగాణ-డిండి

గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతిలో ప్రవేశానికై ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదలయ్యిందని డిండి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ మంగళవారం పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాల్గో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని,ఇందుకు నాలుగో తరగతి చదువుతున్నట్లుగా స్టడీ, కండక్ట్ లేదా బోనఫైడ్, ఆన్‌లైన్‌లో మార్చి 6వ తేదీ లోపల అప్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఒక్కఫోన్‌తో ఒక అప్లికేషన్ మాత్రమే చేయాలని, దరఖాస్తులోని అన్ని విషయాలు క్షుణ్ణంగా చదివి ఆపై దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, జేవీపీ గిరిజ, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను గడపగడపకు తెలియజేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను గడపగడపకు తెలియజేయాలని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలో జోడోయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ 45 ఏండ్ల పరిపాలనలో తాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణం, ఇండ్లు, ఉపాధి కల్పన, ఉద్యోగాలు, రిజర్వేషన్లు,రుణమాఫీలను పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు కల్పించడమే కాకుండా దేశాన్ని , రాష్ట్రాన్ని కుల,మత సామరస్యంతో ముందుకు సాగే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందన్నారు.8ఏండ్ల కాలంలో అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఎన్నో చేస్తానని హామీలు ఇచ్చి ప్రజలను భ్రమలో పెట్టాయన్నారు.ఇచ్చిన హామీలను నిలబెట్టకుండా అటు దేశంలో ఇటు రాష్ట్రంలో విద్వేషాలను రగిలించి కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెట్టి గుంపులుగా చీల్చి ఎన్నికలు వచ్చినప్పుడు డబ్బులు పెట్టి ప్రజలను కొనిపాలన కొనసాగిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణానాయక్, ఉపాధ్యక్షుడు లాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల అంజి, శ్రీధర్‌రెడ్డి, సుభాని, శాగంలింగారెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుమల్, గోపి, కె.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

నాగారం: రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలోబీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు.బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మండలకేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ గ్రామగ్రామాన బీజేపీ భరోసా సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు చలిగంటి వీరేందర్, మల్లెపాక సాయిబాబా, మెడబోయిన యాదగిరి, నియోజకవర్గ కన్వీనర్ కాపు రవికుమార్, మండలఅధ్యక్షులు ముల్కనూరి చిరంజీవి, భూతం సాగర్, నాయకులు అనంతరం సోమేశ్‌గౌడ్, మంగదొడ్డ రమేష్, వంగూరి మహేష్, బొబ్బిలి కిరణ్, యాకుబ్ పాల్గొన్నారు.

లైట్ మోటర్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

లైట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎన్ఎస్పీ క్యాంపు అడ్డా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా పోశం శ్రీను, అధ్యక్షుడుగా చల్లమల్ల విజయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పోద్దిళ్ల గంగాధర్, ప్రధానకార్యదర్శిగా బి.కిరణ్, కోశాధికారిగా ఎస్ కె హబీబ్, కమిటీ సభ్యులు రియాజ్,నయీమ్, సైదులు లను ఎన్నుకున్నారు.

డీఐఈఓను సస్పెండ్ చేయాలి

దేవరకొండ : నల్గొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సొంత వాహనాన్ని కిరాయి వాహనంగా సృష్టించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తు ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్న అధికారిని సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కిరాయి వాహనంగా సృష్టించి, నకిలీ అగ్రిమెంట్స్ చేస్తూ వాహనం యాజమాన్యం ఎవరో తెలియని పరిస్థితిలో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని విమర్శించారు.నెలకు రూ.33 వేల చొప్పున రెండేండ్లుగా అవినీతికి పాల్పడుతున్నాడని విమర్శించారు.వెంటనే అతన్ని విధుల నుండి తొలగించాలని కోరారు.ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రమావతి లక్ష్మణ్ నాయక్ ,నేనావత్ బాబు లాలు, రాజు, రాహుల్ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

నవతెలంగాణ-నాంపల్లి

ఆడపిల్లను రక్షించు- ఆడపిల్లను చదివించు (బేటి బచావో - బేటి పడావో) కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం బాలల పరిరక్షణ కమిటీ మండల చైర్మెన్, ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో పురుషుల కంటే మహిళల సంఖ్య నానాటికి తగ్గుతూ ఉండడంతో ఆడపిల్లలను రక్షించాలన్నారు.ఆడపిల్లలను చదివించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టినది బేటిబచావో- బేటీ పడావో పథకం అని అన్నారు. ఆడపిల్లల సంఖ్యను పెరిగే విధంగా చూడడం, శిశు మరణాల రేటును తగ్గించడం, బాలికలకు పౌష్టిక ఆహారం అందించడం, ఆడపిల్లల్ని లైంగిక వేధింపుల నుండి రక్షించే విధానాలను రూపొందించడమే ఈ పథకం ప్రధానలక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లావణ్యకుమారి, నాంపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మండల వైద్యాధికారి సయ్యద్ ఇక్బాల్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, గ్రామస్థాయి సభ్యులు, సర్పంచులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌కు శుభాకాంక్షలు

నల్లగొండరూరల్ : తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మంగళవారం నల్లగొండలోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,బొకే అండ్ మెమెంటోతో సన్మానించారు. హైదరాబాద్ శాసనమండలి నందు వారిని కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని అదే విధంగా సమాచార హక్కు పరిరక్షణ సమితికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేయగాడాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ సానుకూలంగా స్పందిస్తూ ఎల్లా వేళల సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి శ్రీను, గాధం యాదగిరి, జగన్, భువనగిరి సందీప్, రావుల మహేష్ తదితరులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కండ్లు ప్రధానం

నార్కట్‌పల్లి : మానవ శరీరంలో కోట్ల రూపాయల విలువ గల అవయవాల్లో నైనం.(కండ్లు) ప్రధానమని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంగా ఉంచాలనే లక్ష్యంతోనే కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి గ్రామంలో ప్రతి గడపగడపకు 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిపి అవసరమైన వారికి అద్దాలు మందులు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి ఎంపీటీసీ సైదులు.ఉప సర్పంచ్ జాన్ రెడ్డి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అక్కినపల్లి వైద్యాధికారి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము గిరి కమిటీ డైరెక్టర్ కట్టంగూర్ సత్తయ్య కంటివెలుగు డాక్టర్లు శ్రీనివాస్ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అలంధర్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

నవ తెలంగాణ -ఆలేరు రూరల్ .

భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాలకు కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ అన్నారు .మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు గంధమల్ల బాలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ప్రమాదవ చెత్త మరణిస్తే కేవలం ఆరు లక్షల ఇస్తున్నారని తెలంగాణ శాసనసభలో మాత్రం రాష్ట్ర కార్మిక మంత్రి మల్లారెడ్డి లక్షలాది మంది బిఒసి కార్మికులు ఉన్నారని చెప్పా రే తప్ప వాళ్ళ బాగోగుల గురించి మాట్లడలేదని ప్రమాదవశత్తు చనిపోతే 10 లక్షలు ఇస్తామని చెప్పే ధైర్యం చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మంత్రులు మాత్రం లక్షల జీతాలు అలవెన్స్ ఇతర అనేక సౌకర్యాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ ,యూనియన్ సీనియర్ నాయకులు గడ్డం మల్లేష్, బొజ్జ పరుశురాం, నర్సింగరావు. గంధ మల్ల సంపత్ ,అంజయ్య, నాగరాజు ,మహేష్ ,భాస్కర్ ,సురేష్ ,విజయ్, నర్సింగరావు, రామచంద్ర ,ఎల్లేష్, అశోక్ ,సత్తయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని రామ్‌నగర్‌లో 38,40,41 బూతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి తక్కువ అప్పులు ఎక్కువ అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల నుండి ఉచిత బియ్యం పంపిణీచేస్తుందని తెలిపారు. బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్, కాసుల వెంకటేశం, దాసోజు బిక్షమాచారి, వెల్లంకి పాండు, పాక పద్మచిరంజీవి, బుడ్డ సురేష్, ఉబ్బు బుచ్చయ్య, ఎల్కరాజు కోటయ్య, కైరంకొండ అశోక్, మొగుదాల రమేశ్‌గౌడ్, ఉడుగు యాదయ్యగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, పర్నె శేఖర్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, శ్రీహరి, గణేశ్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కోదాదరూరల్

మండలపరిధిలోని రామపురం క్రాస్‌రోడ్‌లో గుర్తు తెలియని మృతదేహం లభించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై సాయిప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుని వయస్సు 60 ఏండ్లలోపు ఉంటుంది.తెల్లని గల్లా చొక్కా ధరించి ఉన్నాడు.మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రిలో ఉంచాం.వివరాలు తెలియాల్సి ఉంది.మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలి.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-మఠంపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని మట్టపల్లి వద్దగల కృష్ణానదివంతెన సమీపంలో మంగళ వారంచోటుచేసుకుంది.ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం.. నంది గామకు చెందిన వల్లపుడి ప్రసాద్, కంచికచర్ల మండలం గొట్టుముక్కలకు చెందిన గొర్రెపాటి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం ఖానాపురం చెందిన జెట్టి నాగేశ్వరరావులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాచేపల్లి నుండి తెలంగాణ రాష్ట్రం హుజూర్‌నగర్ వైపు వస్తున్నారు.ఈ క్రమంలో మట్టపల్లి వంతెన సమీపంలో కారు లారీని ఎదురెదురుగా ఢీ కొన్నాయి.ఈఘటనలో కారులో ప్రయాణిస్తున్న గొట్టపాటి శ్రీనివాసరావు(50)అక్కడికక్కడే మృతి చెందాడు.ఇరువురి గాయాలు కాగా హుజూర్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పని చేస్తున్న సూపరింటెండెంట్ రాఘవేంద్ర మద్యం సేవించి కార్యాలయంలో తోటి ఉద్యోగులు, విజిటర్స్ పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని, వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక డీఈఓ కార్యాలయంలో డీఈఓ అశోక్‌కు ఈవిషయమై వినతిత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు నవిలే ఉపేందర్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరావత్ భిక్షానాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్యయాదవ్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు బానోత్ బాలునాయక్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలీ అశోక్, నాయకులు ఉప్పుల గణేష్ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



నవతెలంగాణ -కోదాదరూరల్

సంపూర్ణ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల ఆవరణలో అర్బన్ హెల్త్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్ వంటి వ్యాధులకు ఎన్‌సీడీ కిట్స్ ను రోగులకు ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు.గత ప్రభుత్వాలకాలంలో ఖరీదైన వైద్యం పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు.రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ ప్రజల ఆరోగ్యరక్షణ లక్ష్యంగా వైద్య రంగంలో అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో వేలాది రూపాయలు మంజూరు చేసి కార్పొరేట్ వైద్యం అందిస్తూ పేదల ప్రాణాలకు భరోసా ఇస్తున్నారన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం వైద్య ఆరోగ్యశాఖ అంగన్వాడీ, విద్యా శాఖల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కోటాచలం, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, ప్రోగ్రాం జిల్లా అధికారి కల్యాణ్‌చక్రవర్తి, యాతాకుల మధుబాబు, కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వర్‌రావు, పట్టణ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, మైస రమేష్, షైక్ మదార్, అప్పల వెంకట్, సాథిక్, బీఆర్ఎస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, సంపేట ఉపేందర్, తాజ్, రంగారావు, ఉపేందర్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బీపీ , డయాబెటిస్ ఉన్నవారికి ఎన్సిడి కిట్ బ్యాగ్స్ మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రిష్టా రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం సంధ్యా సమయంలో వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని , అలాగే యోగ చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని దీర్ఘ వ్యాధులు కూడా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి , ఉప సర్పంచ్ మణెమ్మ , వార్డు మెంబర్స్ , కిరణ్మయి , ఆశా కార్యకర్తలు కే. లలిత , ఎం. ఐలమ్మ , బి. జానకి పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్యమేళా కార్యక్రమాన్ని వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిందని గ్రామీణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని నీర్నెముల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్యమేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమేళాలో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు చేయడం, మందులు అందించడం, ఆరోగ్య గుర్తింపు నంబరు కేటాయించడం, చెవి, ముక్కు, గొంతు, కంటి వైద్య నిపుణులు సేవలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొబ్బిలి బుచ్చిరెడ్డి, ఏ.ఎన్.ఎం రమణ, పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప రాణి, రవికిరణ్, సత్తయ్య, ఆశా కార్యకర్తలు ఏభూషి ఉప్పలమ్మ, సుర్వి కృష్ణవేణి పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఆరోగ్య మేళాను ప్రజలందరూ సక్రమంగా ఉపయోగించుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు కోరారు. స్థానిక పులిగిల్ల సబ్ సెంటర్లో డాక్టర్ జ్యోతి మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బీపీ షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులతో కూడిన ఎన్సీడీ కిట్లను ఎంపీపీ నూతి రమేష్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి హెచ్ ఎన్ ఓ సునంద, సూపర్వైజర్ సువర్ణకుమారి హెల్త్ అసిస్టెంట్ పసల శౌరి, స్వరూప, సౌందర్య, తదితరులుపాల్గొన్నారు.

ఇంటి స్థలాల కేటాయింపులో నిబంధనలు సడలించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం జర్నలిస్టులకు మంజూరు చేసే ఇంటి స్థలాలు, డబుల్‌బెడ్ రూమ్‌ల మంజూరు విషయంలో మాదిగ జర్నలిస్టులకు నిబంధనలు సడలించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో మీడియా అకాడమీచైర్మెన్ అల్లం నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేందుకు ఇటీవల ప్రకటించిన ప్రకటనను తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్వాగతిస్తుందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సుమారు 2,500 మంది వరకు మాదిగ జర్నలిస్టులు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇంటి స్థలాల కేటాయింపులో సీనియారిటీ, అక్రిడిటేషన్ కార్డు, శాలరీ పే స్లిప్ వంటి నిబంధనలు పెట్టే అవకాశం ఉన్నందున ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్న మాదిగ జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.సీఎంకేసీఆర్ దృష్టికి నిబంధనల సడలింపు విషయం తీసుకెళ్లాలని అల్లం నారాయణను కోరగా తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రాజేందర్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్‌మాదిగ, కాటేపాగ హుస్సేన్‌మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాల్వాయిబాలయ్య, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్లకర్నాకర్, నాయకులు కంబాలపల్లి రాములు, పుల్లగళ్ళ శ్రీధర్, తూర్పు శ్రీనయ్య, వల్లంపుల నర్సింహా, ఉపేందర్ పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మఠంపల్లి



అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతరెండురోజుల కింద తప్పిపోయాడు అనంతగిరి తిరువంలరెడ్డి రాజారెడ్డి (48) తన ఇంట్లోనే మృతి చెందాడు. మరణించి రెండు రోజులు కావొచ్చుని తెలుస్తుంది.మృతునికి రెండవ భార్యతో చాలా కాలంగా గొడవలు జరుగుతున్నట్టు తెలిసింది.ఒంటరిగానే తన ఇంట్లో రెండేండ్లుగా నివాసం ఉంటున్నాడు. పూర్తి వివరాలు తెలియరాలేదు.

పెరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలి

జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామం వెంకటాపురం శివారులోని వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ మంగళవారం పరిశీలించారు.మారుతున్న వాతావరణ పరిస్థితులను గమనించి రైతులు యూరియా, ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు.రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులుకు అనుకూలంగా ఉండటం వలన, అధిక నత్రజని వాడిన పొలాల్లో అగ్గి తెగులు ఎక్కువగా కనిపిస్తుందన్నారు.ఎదిగిన మొక్కల ఆకులపై దారపుకండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయన్నారు.ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు కలిగి ఉంటాయన్నారు.దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలని, తెగులుసోకిన పొలంలో 5 శాతం ఆకులు నష్టపోయినచో ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా/లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ./లీ. నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.సకాలంలో జాగ్రత్తలు తీసుకుంటే పంటను తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, ఏఈఓ బాలాజీ, రైతులు కల్లేపల్లి చంద్రమోహన్, నవిలే రవి,ఆకుల ప్రభాకర్, సానబోయిన శ్రీశైలం పాల్గొన్నారు.



అదేవిధంగా మండలంలోని వెంకటాపురంలో వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ పరిశీలించారు.మారుతున్న వాతావరణ పరిస్థితులను గమనించి రైతులు యూరియా, ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్యఏఈఓ బాలాజీ, రైతులు కల్లేపల్లి చంద్రమోహన్, నవిలే రవి, ఆకుల ప్రభాకర్, సానబోయిన శ్రీశైలం పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి స్థలమివ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి

బంజారా కుల దైవమైన సంత్ శ్రీ సద్గురు శ్రీ సేవాలాల్ మరియు జగదాంబ మాత దేవాలయం నిర్మించుటకు భూమిని మండలకేంద్రంలో ప్రభుత్వస్థలం కేటాయించగలరని తహసీల్దార్‌కు, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ధైర్యపురితండా సర్పంచ్ బాలోసింగ్‌నాయక్, దేనియ తండా సర్పంచ్ సుజాతకొండల్‌నాయక్, మాజీ సర్పంచ్ బిచ్చానాయక్, జరుపులతండా సర్పంచ్ నిర్మల రాజునాయక్, బోత్యతండా సర్పంచ్ దీప్లానాయక్, ప్రశాంతపురితండా సర్పంచ్ బంగారి జగన్‌నాయక్, నసర్లపల్లి వార్డు సభ్యులు రమావత్ బాలాజీనాయక్, రమావత్ మహేష్‌నాయక్, రమేష్‌నాయక్,కొర్ర హేమునాయక్, మోహన్‌నాయక్‌ఉన్నారు.

ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం

దేవరకొండ :వైద్యరంగంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డయాబెటిక్ ,హైపర్ టెన్షన్ ,క్యాన్సర్ రోగులకు, ఔషధ కిట్టులను పంపిణీ చేశారు .సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం ఔషధాల కిట్లను అందిస్తుందన్నారు. పుట్టిన బిడ్డనుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలను అందించేలా వైద్య రంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, లింగం, బాలు, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి 22వరకు పొడిగింపు

నిడమనూరు: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలోని 100 సీట్లకు, ఏడో తరగతి నుండి పదవ తరగతికి గల మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను అర్హులైన విద్యార్థుల నుండి ఆహ్వానిస్తున్నారు.అర్హులైన విద్యార్థులు www.Telangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16 ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు,ఏడు నుండి పదో తరగతి వరకు గల మిగిలిన సీట్లకు ఏప్రిల్ 16 మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కంటి చూపును మెరుగుపరచుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ

ప్రతి ఒక్కరూ కంటి చూపును మెరుగుపరుచుకోవాలని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డిఎంహెచ్వో కొండల్ రావు, కౌన్సిలర్లు ఊట్కూరి వెంకట్ రెడ్డి, బొజ్జ శంకరయ్య తో కలిసి ప్రారంభించారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కళ్లద్దాలు పొందాలన్నారు.

కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన కమిషనర్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో మూడో విడతలో భాగంగా పలు వార్డులలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి మంగళవారం తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణంలోని 3, 6, 23, 26, 34, 47 వార్డులలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. మూడవ వార్డులో కంటి వెలుగు శిబిరం వద్ద మరుగుదొడ్ల ఏర్పాట్లను వెంటనే చేయాలని, ఆరవ వార్డులో రోడ్డు నిర్మాణం సరిగా లేనందున మొరం వేసి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట డీఈలు అశోక్, నర్సింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజా, శంకర్, సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పాదయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తాను రాజకీయాల కోసం పాదయాత్ర చేయడం లేదని ప్రజల బాధలు, కష్టాలు, సమస్యలు తెలుసుకోవడం కోసం మాత్రమే పాదయాత్ర చేపట్టానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పటేల్ రమేష్ రెడ్డి చెపట్టిన పాద యాత్ర మంగళవారం సూర్యాపేట మండలం లోని బాలెంల గ్రామం నుండి ఆరెగూడెం, పుల్గం వారిగూడెం గ్రామాల మీదుగా దాస్ తండా వరకు పాదయాత్ర చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంలో తనకు ఎవరు గాడ్ ఫాదర్ లేదని ప్రజలే నాకు గాడ్‌ఫాదర్ అని స్పష్టం చేశారు.పెద్ద కుటుంబంలో అతి సున్నితంగా పెరిగిన తాను ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఉద్దేశంతోనే పాదయాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రజల ఆదరణ చూస్తుంటే ఈ పాదయాత్రలో నడవడం కాదు పరిగెత్తాలనిపిస్తుందన్నారు.. 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ దేశంలోనే తాము ఇస్తున్నామని గొప్పలు చెప్పుకున్న మంత్రి ఏ పాటి 24 గంటల కరెంటు వ్యవసాయానికి ఇస్తున్నారని సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, సూర్యాపేట పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు శ్రీనివాస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, బాలెంల సర్పంచ్ రామసాని రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, అరేగూడెం ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు డాక్య, షఫీఉల్లా, నామ ప్రవీణ్, కుప్పిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఫరూక్, స్వామినాయుడు, ఉపేందర్, కుమ్మరికుంట్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అన్ని కేంద్రాలలో నిరంతరం విద్యుత్, శానిటేషన్, తాగునీరు, ఫిస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్ తప్పక అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.జిల్లా అంతటా ఏర్పాటు చేసిన 55 కేంద్రాలలో ఈ నెల 15 నుండి మార్చి 2 వరకు ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం12 వరకు అలాగే మద్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నారు. జిల్లా నుండి మొత్తం 7886 మంది పిల్లలు పరీక్షలకు హాజరు కానున్నట్లు జనరల్ సబ్జెక్టు లో 5051 అలాగే ఓకేషనల్ లో 2835 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా ఆయా కళాశాలల ప్రధానాచార్యులు విధిగా పిల్లలకు హాల్‌టికెట్స్ అందించాలని సూచించారు.అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని కేంద్రాలను ఆర్డీఓలు తనిఖీలు చేపట్టాలని సూచించారు.పరీక్షల నిర్వహణ సందర్భంగా పరీక్షాకేంద్రాల ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు వాట్సాప్ గ్రూప్‌గా ఏర్పడాలన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 9618156377, 9849302073 లకు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, వెంకారెడ్డి, డీఈఓ అశోక్, డీఐఓ కృష్ణయ్య,డీఎస్పీ ాగభూషణం, డీఐఓ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ రామనుజులరెడ్డి, పోస్టల్, విద్యుత్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పెద్ద సంఖ్యలో ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.మంగళవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వేములపల్లి మండలపరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన 150 మంది వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు.చేరిన వారిలో (పలస సుధాకర్, కుసుమ లింగారెడ్డి, దుర్గయ్య, లక్ష్మారెడ్డి, నారబోయిన వెంకన్న, కే.సైదులు, కే.తిరుపతయ్య, జి. అనంత్‌రెడ్డి, భద్రారెడ్డి) వారిని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోనికి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కర్నాకర్‌రెడ్డి, మిర్యాలగూడ వైస్ఎంపీపీ అమరావతి సైదులు, బీఆర్ఎస్ ఇరుగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మాజీ సర్పంచ్ ఉత్తెర్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ యువజన ఉపాధ్యక్షులు యరమల్ల దినేష్, నిడుగొండ రామ్‌చంద్రు, చిలుకూరి వెంకన్న, మేక దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

రైతులకు రుణాలు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు రుణాలు అందజేశారు.స్థానిక స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో రూ.5కోట్ల రుణాలను ఆ బ్యాంకు తెలంగాణ సర్కిల్ హెడ్ డీజీఎం ఎన్వీఎస్ ప్రసాద్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.సులభంగా రుణాలు అందించి అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు.బ్యాంకు అందించే సేవలను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రుణాల శాఖ హెడ్ ఏజీఎం విజయలక్ష్మి, రైస్‌మిల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అధ్యక్షులు శ్రీనివాస్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలో 17వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరానికి ఆయన మంగళవారం ముఖ్యతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.కంటి వెలుగు కార్యక్రమంమొదటి విజయవంతమైందని, రెండో విడత కూడా విజయవంతం కావడానికి గ్రామాల్లో ఉన్న అధికారులు, పంచాయతీసిబ్బంది, వైద్యసిబ్బంది కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్,కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, అట్లూరి మంజుల రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కంటి వెలుగును 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీర ప్రసాద్‌యాదవ్ అన్నారు.మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బేటిజ్యోతిరాణి, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య, ఎంపీఓ సందీప్‌కుమార్, సీహెచ్ఓ చరణ్, డాక్టర్ మణిరత్నం, వేణు, వైద్యసిబ్బంది,ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

రిటైర్డ్ జవాన్లకు ఘనసన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

పుల్వామా దాడిలో ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన పాకిస్తాన్ దాడిలో అమరులైన సైనికుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ సైనికులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు.అనంతరం రిటైర్డ్ జవాన్లను లింగాచారి, సంకేపల్లి జగన్మోహన్‌రెడ్డి, మోదుగు కొండల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామచంద్రగౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్.సురేష్ కుమార్, తిపిరిశెట్టిలక్ష్మణ్, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, నలిన్, దీన్ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ఆయిల్‌ఫామ్ చెట్ల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి సూచించారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. మర్రిగూడ మండలంలోని పలు గ్రామాల రైతులు పూర్తిగా పత్తి, వరి పంటలపై ఆధారపడి కొన్నిసార్లు దిగుబడి తక్కువ రావడం, సరైన గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా ఆర్థికంగా నష్టపోతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ లాంటి పంటలను పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందేటట్టు చూడాలని కోరారు.(ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ, ఎంపీడీవో జే. వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్, ఎంఈఓ గురువారావు, సూపరింటెండెంట్ సయ్యద్ యాకుబ్, ఏపీఓ వెంకటేశం, ఆర్అండ్‌బీ ఏఈ అనిత, ఏవో ఆవుల స్పందన, హెచ్ఓ శ్వేత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తపాలాశాఖకు ప్రజల నుండి విశేష ఆదరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తపాలా శాఖకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని తపాలాశాఖ సూర్యాపేట డివిజన్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.దేశంలోని పోస్టాఫీసుల్లో ఈ నెలలో దాదాపు 11 లక్షల సుకన్య సమృద్ధి ఖాతాలు తెరుచుకున్నాయన్నారు.ఇందులో తెలంగాణ నుంచి 32,106 ఖాతాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి 54,574 నమోదయ్యాయని తెలిపారు.అంతే కాక పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ రంగంలో కూడా విశేషమైన ఫలితాలు సాధిస్తూ ముందుకు పోతోందని ఈ నెల 9, 10వ తేదీల్లో అజాదీ కా అమ్రిత్ మహోత్సవ్ అమృత్ పెక్స్ 2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాఖ 28970 ఖాతాలు తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని 6208 పోస్ట్ ఆఫీసుల ద్వారా కేవలం రెండు రోజుల్లో 34384 ఖాతాలు తెరిచామని, అందులో భాగంగా సూర్యాపేట పోస్టల్ డివిజన్ 1615 ఖాతాలు లక్ష్యంగా పెట్టుకొని రెండు రోజుల్లో లక్ష్యానికి మించి 1652 ఖాతాలు తెరచి రికార్డ్ సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.పదేండ్లలోపు వయస్సు గల ఆడ పిల్లల తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లు, ఎవరైనా డబ్బులు పొదుపు చేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు.ఈనెల 20 నుండి 25 వరకు పీవోఎసీబీ మహామేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

నేరేడుచర్ల :ప్రతిఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చల్లా శ్రీలతరెడ్డి కోరారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డాక్టర్ సాహితీ, డాక్టర్. నాగవేణి, నవ్య, శృతి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, 9వ వార్డు కౌన్సిలర్ అమరబోయిన లలిత, ఇంజమూరిమల్లయ్య, భరత్‌కుమార్, సులవ యాదగిరి పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్‌టెస్ట్

నేరేడుచర్ల :జాతీయ విజ్ఞాన శాస్త్రదినోత్సవం ఈ నెల 28న పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో సైన్స్ కోఆర్డినేటర్ ఎం.సైదులు ఆధ్వర్యంలో సైన్స్‌టాలెంట్ టెస్ట్ ఆన్‌లైన్‌లో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు,దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులు బి.మధు హాజరై జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.మండల స్థాయిపరీక్షలో ఇంగ్లీష్ మీడియం నుండి డి.ప్రణవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల ప్రథమస్థానం, భరత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ద్వితీయస్థానం,తెలుగుమీడియం నుండి సిద్ధు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రథమస్థానం,శాలిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడవరం ద్వితీయస్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, మాధవి, శౌరి, కృష్ణప్రసాద్,రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా గోపాల్‌రెడ్డి 92వ జయంతి ఉత్సవాలు

గరిడేపల్లి :మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఘంట గోపాల్‌రెడ్డి 92వ జయంతి ఉత్సవాలను గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఘంట అమరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి యొక్క ఆశయసాధనకు అరబిందో సంస్థ, సిబ్బంది పని చేయాలని దాని ద్వారా ఆయన స్థాపించిన సంస్థలు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం చైర్మెన్,దూపహాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ అరవింద మాత ఆశీస్సులతో మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 7 గ్రామాలకు సాగునీరు ఇతర గ్రామాలకు 40 వేల ఎకరాలకు సాగునీరు అందే విధంగా కృషి చేశారన్నారు.వారి జీవితం మనందరికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి లవకుమార్, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామినేని సత్యం, దాచేపల్లి రామయ్య, గార్లపాటి స్వర్ణ, అత్తి శ్రీనివాస్, అరేపురి శ్రీనివాస్, మల్లేపల్లి రామయ్య, కే వి కే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేష్, కిరణ్, నరేష్, డాక్టర్ టి.మాధురి, ఎన్.సుగంధి, డి.ఆదర్శ్ ఆఫీసు సిబ్బంది, ఉపేందర్, కృష్ణ, ప్రభాకర్, ప్రవీణ్, క్షేత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.